
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు

## ముఖ్య విశేషాలు


**అత్యాధునిక ల్యాబ్:** ప్రపంచ స్థాయి క్వాంటమ్ హార్డ్‌వేర్ సదుపాయం.

**యువతకు శిక్షణ:** విద్యార్థులకు నేరుగా హార్డ్‌వేర్‌పై పనిచేసే అరుదైన అవకాశం.

**డేటా భద్రత:** భారత్ సొంతంగా నిర్వహిస్తున్న క్లౌడ్ సర్వీసెస్.

**స్టార్టప్ హబ్:** నవకల్పనల కోసం ప్రత్యేక ఇంక్యుబేషన్ కేంద్రం.

చరిత్ర గమనాన్ని మార్చే క్షణాలు చాలా అరుదుగా వస్తాయి. అమరావతిలో శనివారం మన కళ్ల ముందు ఆవిష్కృతమైన దృశ్యం అటువంటిదే. భారతదేశాన్ని క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టే దిశగా పడిన తొలి అడుగు ఇది. ఈ శిలాన్యాసం కేవలం ఒక భవనానికి వేసిన పునాది కాదు... ఇది కోట్ల మంది భారతీయ యువత, ముఖ్యంగా తెలుగు బిడ్డల ఉజ్వల భవిష్యత్తుకు నిర్మించిన మహోన్నత వారధి.






# తెలుగు గడ్డపై నవశకారంభం



## నిత్య విద్యార్థి, సాంకేతిక కాలజ్ఞాని నారా చంద్రబాబునాయుడు సంకల్పం

### సాంకేతిక సార్వభౌమత్వం వైపు...

గతంలో మనం సరికొత్త ఆవిష్కరణల కోసం పశ్చిమ దేశాల వైపు ఆశగా చూసేవాళ్ళం. అమెరికా, చైనా వంటి దేశాలు క్వాంటమ్ రంగంలో దూసుకుపోతుంటే, మనం కేవలం అనుకర్తలుగా మిగిలిపోతామేమో అన్న సందేహం ఉండేది. కానీ నేడు "ఇండియాస్ గేట్‌వే టు వరల్డ్-క్లాస్ క్వాంటమ్ కంప్యూటింగ్" అనే నినాదం మన ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. అమరావతి 'క్వాంటమ్ వ్యాలీ' ద్వారా 100 కంటే ఎక్కువ క్యూబిట్ల' (Qubits) సామర్థ్యం గల క్లౌడ్ కంప్యూటింగ్‌ను సొంతం చేసుకోవడం ద్వారా మనం సాంకేతిక స్వాతంత్ర్యం వైపు గట్టి అడుగు వేశాం.

### మేధో సంపత్తికి పుట్టినిల్లు...


మన తెలుగు నేల ఎప్పుడూ విజ్ఞానానికి చిరునామాయే. విశ్వనాథ సత్యనారాయణ సాహిత్య మేధస్సు, సీఆర్ రావు గణిత ప్రతిభ పుట్టిన ఈ గడ్డ... ఇప్పుడు ప్రపంచ స్థాయి క్వాంటమ్ శాస్త్రవేత్తలను తయారు చేసే బాధ్యతను స్వీకరిస్తోంది. విద్యార్థులకు కేవలం పుస్తక పాఠాలు మాత్రమే కాకుండా, నేరుగా క్వాంటమ్ హార్డ్‌వేర్‌పై శిక్షణ (Hands-on training) ఇచ్చేలా ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దడం అభినందనీయం. దీనివల్ల మన యువత విదేశాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా మన గడ్డపైనే ఉండి ప్రపంచాన్ని మార్చే ఆవిష్కరణలు చేయవచ్చు.

### సర్వతోముఖాభివృద్ధికి చిరునామా

క్వాంటమ్ కంప్యూటింగ్ కేవలం ఒక టెక్నాలజీ కాదు, అది ఒక మహా విప్లవం. ఇది వైద్యం, ఆర్థిక రంగం, సైబర్ భద్రత, అంతరిక్ష పరిశోధనలలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతోంది. TCS అల్గోరిథం, సార్వభౌమ క్లౌడ్ (Sovereign Cloud) ద్వారా మన డేటా భద్రతకు 100% హామీ ఇస్తూనే, స్టార్టప్‌లకు, పరిశోధనా సంస్థలకు ఈ కేంద్రం ఒక గొప్ప వేదికగా మారనుంది.

## నేడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సమావేశం

- జీఎస్డీపీ, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాలపై చర్చ
- ఆదాయార్జన శాఖలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష
- వర్చువల్‌గా హాజరుకానున్న కలెక్టర్లు, ఎస్పీలు



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన సోమవారం మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరగనుంది. సచివాలయంలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు జరిగే సమీక్షకు మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు హాజరుకానున్నారు. కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా పాల్గొంటారు. జీఎస్డీపీ వృద్ధి రేటు, స్వర్ణాంధ్ర-2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్‌పై ముఖ్యమంత్రి సమీక్షిస్తారు. వీటితో పాటు రాష్ట్రంలోకి వచ్చిన వివిధ పెట్టుబడులు, ప్రస్తుతం రాష్ట్రంలో చేపట్టిన పీపీపీ ప్రాజెక్టుల పురోగతి అంశాలపై కూడా చర్చ జరుగుతుంది. రియల్ టైమ్ గవర్నెన్సులో భాగంగా అవేర్, డేటా లేక్ సహా పాలనలో ఏఐ టూల్స్ ఇతర సాంకేతికత వినియోగంపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేస్తారు. రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పన, వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానం అమలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై సమీక్షిస్తారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో శాఖలు తీసుకోవాల్సిన కార్యాచరణ, చేరుకోవాల్సిన లక్ష్యాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు, ఎస్పీలకు దిశానిర్దేశం చేస్తారు.

### వెంటనే పూర్తి నివేదిక ఇవ్వండి

దేవరపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్ విద్యార్థులకు

**అస్వస్థతపై ముఖ్యమంత్రి సమీక్ష**

నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం

2

## హిందూ సమాజానికి జగన్‌రెడ్డి ద్రోహం

- డబ్బులకు కక్కుర్తిపడి మనోభావాల తాకట్టు
- లడ్డూ కల్తీ నుంచి ఆలయాలపై దాడుల వరకూ వైసీపీ హయాంలో అన్నీ అపవిత్రమే
- మహా పాపానికి బాధ్యులు తప్పించుకోలేరు
- ఈ అంశంపై అసెంబ్లీలోనూ చర్చిస్తాం

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



రసాయనాలతో కల్తీ నెయ్యి తయారు చేసి డబ్బులకు కక్కుర్తిపడి హిందువుల మనోభావాలను తాకట్టు పెట్టారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంలో జగన్‌రెడ్డిని బాధ్యుడిగా చేయాలని, ఈ అంశంపై అసెంబ్లీలోనూ చర్చిస్తామని తెలిపారు. కేంద్ర బడ్జెట్-2026పై ఆదివారం విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో కోట్లాది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి, సింథటిక్ ఘీ, రసాయనాలు వాడటం హిందూ సమాజంపై జరిగిన ఘోరమైన ద్రోహమని మండిపడ్డారు. కలియుగ దైవంగా కోట్లాది భక్తులు నమ్మే వేంకటేశ్వరస్వామి ప్రసాదానికే అవినీతి మచ్చ తేవడం వైసీపీ పాలనలో జరిగిన అత్యంత నీచమైన చర్య అని ధ్వజమెత్తారు. ఎన్‌డీడీబీ నివేదికలు, ఇతర ల్యాబ్ రిపోర్టులను పరిశీలిస్తే లడ్డూ తయారీలో కల్తీ జరిగిన విషయం ఎలాంటి సందేహానికి తావు లేకుండా స్పష్టంగా తేలుతోందని తెలిపారు. అధికారిక నివేదికలు కల్తీని నిర్ధారిస్తుంటే జగన్‌రెడ్డి కల్తీ లేదని చెబుతుండడం, అదే సమయంలో టీటీడీ మాజీ చైర్మన్ మాత్రం కల్తీ జరిగింది అని ఒప్పుకోవడం... ఆ పార్టీలో విరుద్ధ వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.

... వివరాలు 2లో

# వెంటనే పూర్తి నివేదిక ఇవ్వండి

- దేవరపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్ విద్యార్థులకు అస్వస్థతపై సీఎం చంద్రబాబునాయుడు సమీక్ష
- నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం



అమరావతి (చైతన్యరథం): పోలవరం జిల్లా రంపచోడవరంలోని దేవరపల్లి ఆశ్రమం బాలుర హాస్టల్‌లో విద్యార్థుల అస్వస్థత ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎంవో అధికారులు, ఇతర అధికారులతో సమీక్షించారు. పోలవరం జిల్లా రంపచోడవరంలోని దేవరపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్‌లో 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి, జ్వరం, డయేరియా లక్షణాలు కనిపించడంతో వారిని హుటాహుటిన మారేడుమిల్లి, రంపచోడవరం ఏరియా ఆస్పత్రులకు తరలించినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. శనివారం ఉదయం అల్పాహారం తీసుకున్న తరవాత విద్యార్థులు కడుపునొప్పి, వాంతులు రావడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినట్టు తెలిపారు. ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి కుదుటపడిందని తెలిపారు. ఘటన జరిగిన వెంటనే హాస్టల్ తనిఖీకి వెళ్లి అక్కడి పరిస్థితులను కూడా అధ్యయనం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలియచేశారు.

హాస్టల్‌లోని మిగిలిన విద్యార్థులకు కూడా ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించి డయేరియా లక్షణాలు ఉన్నవారికి చికిత్స అందించినట్టు వివరించారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు... ఆహార పదార్థాల, నీటి నమూనాలు కూడా సేకరించామని తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేసేందుకు జాయింట్ ఇన్‌స్పెక్షన్ కమిటీని కూడా నియమించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తనకు నివేదించాలన్నారు. ఘటనపై సోమవారంలోగా పూర్తి నివేదికను తనకు అందజేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఘటనకు కారకులపై శాఖాపరమైన చర్యలతో పాటు అవసరాన్ని బట్టి క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# కల్తీ నెయ్యి నిజం..

- బాబాయ్ ఒప్పుకున్నాడు..
- అబ్బాయ్ ఏం సమాధానం చెబుతారు?
- దోషులు కచ్చితంగా శిక్ష అనుభవిస్తారు
- ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



శ్రీకాకుళం (చైతన్యరథం): శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించిన కల్తీ నెయ్యి వ్యవహారంపై టీడీపీ ఎంపీ అప్పలనా యుడు విరుచుకుపడ్డారు. సీఎఫ్‌టీఆర్ఐ రిపోర్టును తొక్కిపెట్టింది నిజం కాదా? భోలేబాబా డెయిరీకి కొమ్ముకాసింది ఎవరు? అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారంలో టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెయ్యి కల్తీ జరిగిందని ఇప్పటికైనా వైవీ సుబ్బారెడ్డి అంగీకరించడం సంతోషకరమని, అయితే ఆయన చెబుతు న్న కుంటి సాకులు విడ్డూరంగా ఉన్నాయని ఢిల్లీలో విమర్శిం చారు. 'బాబాయ్ నిజాలు ఒప్పుకున్నారు, మరి అబ్బాయ్ ఇప్పుడేమంటారు? తప్పు జరిగిన మాట వాస్తవం కాబట్టి జగన్ వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు.

సీఎఫ్‌టీఆర్ఐకి నెయ్యి శాంపిల్స్ పంపినట్టు అంగీకరించిన సుబ్బారెడ్డి..దాని రిపోర్ట్ గురించి తనకు తెలియదనడం పచ్చి అబద్ధమని మండిపడ్డారు. ఆ నివేదికను సుబ్బారెడ్డి కావాలనే తొక్కిపెట్టారని ఆరోపించారు. నిబంధనలు సడలించి నాణ్యత పెంచామన్న సుబ్బారెడ్డి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎంపీ ఎద్దేవా చేశారు. 'నిబంధనలు సడలించబట్టే కదా.. భోలే బాబా డెయిరీ లక్షల కిలోల నకిలీ నెయ్యిని తిరుమలకు సరఫరా చేసింది! దీనికి సుబ్బారెడ్డి ఏం సమాధానం చెబుతారు?' అని ప్రశ్నించారు. శ్రీవారి లడ్డూ విషయంలో ఇంతటి మహా అపచా రం జరిగినా పశ్చాత్తాపం లేకుండా వైవీ సుబ్బారెడ్డి ఇంకా బుకాయిస్తుండటం విస్మయానికి గురి చేస్తోందని అన్నారు. టీటీడీ మాజీ చైర్మన్ చెబుతున్న చిలక పలుకులను ప్రజలెవరూ నమ్మే స్థితిలో లేరని, దోషులు కచ్చితంగా శిక్ష అనుభవించా ల్సిందేనని తేల్చిచెప్పారు.

# హిందూ సమాజానికి జగన్‌రెడ్డి ద్రోహం

- డబ్బులకు కక్కుర్తి పడి మనోభావాల తాకట్టు
- లడ్డూ కల్తీ నుంచి ఆలయాలపై దాడుల వరకూ
- వైసీపీ హయాంలో అన్నీ అపవిత్రమే...
- మహాపాపానికి బాధ్యులు తప్పించుకోలేరు
- అసెంబ్లీలోనూ ఈ అంశంపై చర్చిస్తాం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు




విశాఖపట్నం (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి, సింథటిక్ ఘీ, రసాయనాలు వాడటంపై దర్యాప్తు సంస్థల విచారణల్లో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం సుమారు 20 కోట్ల లడ్డూలు, దాదాపు 68 లక్షల కిలోల మేర "నెయ్యిగా పిలవబడే" పదార్థాన్ని ఉపయోగించినట్టు తేలిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. పాలతో తయారైన స్వచ్ఛమైన నెయ్యి కాకుండా, పామ్ ఆయిల్, రసాయ నాలు, ఇతర మూలకాలతో తయారైన సింథటిక్ ఘీ వాడినట్టు నివేదికలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. లాభాల కోసం భక్తుల విశ్వాసాన్ని తాకట్టు పెట్టారని తీవ్రంగా విమర్శించారు. ఇది కేవలం ఆర్థిక అక్రమం మాత్రమే కాదని, హిందువుల మనోభావా లపై ప్రత్యక్ష దాడి అని అన్నారు. రోజుకు 70 వేల నుంచి 80 వేల మంది భక్తులు దర్శించుకునే తిరుమలలో, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయడం చరిత్రలో మచ్చగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. ఈ దుర్మార్గానికి బాధ్యు లైన వారెవరైనా సరే కఠిన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు.

## ఆలయాలపై దాడులు..వైసీపీ నిర్లక్ష్యం

వైసీపీ హయాంలో కేవలం లడ్డూ వ్యవహారమే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా 200కు పైగా దేవాలయాలపై దాడులు జరిగినా నామ మాత్ర కేసులు పెట్టి చేతులు దులిపేసుకున్నారని మండిపడ్డారు. ఆలయాలపై దాడులు, హిందువులపై దాడులు జరిగినా ప్రభుత్వ నిర్లక్ష్యంతో దోషులు శిక్ష తప్పించుకున్నారని అన్నారు. జగన్‌రెడ్డి వ్యక్తిగతంగా నాస్తికుడైనా..అధికారంలో ఉన్నప్పుడు హిందూ విశ్వా సాలను గౌరవించాల్సిన బాధ్యతను విస్మరించారని విమర్శించారు. తన హయాంలో హింసను ప్రోత్సహించి ప్రజలపై దాడులు జరిపించి..ఇప్పుడు విక్టిమ్ కార్డ్ ప్లే చేస్తూ కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల పాలనలో కల్తీ మద్యం, కల్తీ నిర్మాణాలు, కల్తీ పాలన... చివరికి దేవుడి ప్రసా దానికీ కల్తీ చేసిన పాలన వైసీపీదని ఘాటుగా వ్యాఖ్యానించారు.

## హిందూ ధర్మంపై అవమానం కొనసాగింది

వైఎస్ ఒకప్పుడు "ఏడు కొండలు కాదు రెండు కొండలు" అంటూ కలియుగ దైవాన్ని అవమానించిన ఘటనను గుర్తు చేస్తూ.. అదే ధోరణి జగన్‌రెడ్డి పాలనలో కొనసాగిందని చెప్పారు. హిందూ ధర్మంపై నమ్మకం లేని నాయకత్వం అధికారంలో ఉంటే వ్యవస్థలు ఎలా దిగజారుతాయో తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారమే ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ వ్యవహారాన్ని బయటపెట్టి నిజాలను ప్రజల ముందుంచిందని తెలిపారు. లడ్డూ తయారీలో పామ్ ఆయిల్ వాడటం, రసాయనాలు కలవడం, వాటి మూలాల ద్వారా జంతు కొవ్వు కూడా చేరినట్టు నివేదికలు చెబుతున్నాయని స్పష్టం చేశారు. తిరుపతి లడ్డూ స్వచ్ఛతను కాపాడాల్సిన బాధ్యత అంద రిదని, ముఖ్యంగా పాలకులదని స్పష్టం చేశారు. ఈ కల్తీ వ్యవహా రంపై అసెంబ్లీలో కూడా విస్తృతంగా చర్చించబోతున్నామని, హిం దువుల మనోభావాలను దెబ్బతీసిన ప్రతిఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. దేవుడి విషయంలో చేసిన పాపానికి బాధ్యులైన ఎవ్వరూ తప్పించుకోలేరని హెచ్చరించారు.

## బడ్జెట్ దేశ భవితకు బంగారు బాట

భవిష్యత్ తరాలకు మెరుగైన జీవన ప్రమాణాలు, స్థిరమైన ఉపాధి అవకాశాలు, దేశానికి దీర్ఘ కాలిక ఆదాయ వనరులు సృష్టించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్–2026 దేశ భవితకు బంగారు బాట వేసిందని పేర్కొన్నారు. ముఖ్యంగా మౌలిక వసతు ల అభివృద్ధికి సుమారు రూ.12 లక్షల కోట్లకు పైగా కేటాయింపు లు పెరగడం దేశ అభివృద్ధిపై కేంద్రానికి ఉన్న స్పష్టమైన దూరదృష్టిని చాటుతుందన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరమని, అదే ఉద్యోగాల సృష్టికి, ఆర్థిక వృద్ధికి పునాదిగా మారుతుందని తెలిపారు. రేపటి తరాలకు మెరుగైన అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ఈ బడ్జెట్ రూపొందించబడిం దన్నారు. ఈ చారిత్రక బడ్జెట్‌కు మార్గనిర్దేశం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ సీఎం, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో దేశ అభివృద్ధికి తోడ్పడుతున్న కూటమి ప్రభుత్వాన్ని అభినందించారు.

# విశాఖలో మంత్రి మండిపల్లి పర్యటన

- ముఖ్యమైన పర్యాటక కేంద్రాల పరిశీలన
- కొత్తగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జ్ సందర్శన
- ఆర్టీసీ బస్సులు పెంచుతామని వెల్లడి



విశాఖపట్నం(చైతన్యరథం): రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి విశాఖపట్నం జిల్లాలో వివిధ ముఖ్యమైన పర్యా టక కేంద్రాలను పరిశీలించారు. అందులో భాగంగా కైలాసగిరి పైన ఉన్న కొత్తగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జ్‌ను, వివిధ పర్యాటక కేంద్రాలను సందర్శించారు. వాటిని మరింత అభివృద్ధి చేయా లని కోరారు. అదేవిధంగా కైలాసగిరిపైన పర్యాటక కేంద్రాలకు వచ్చే పర్యాటకులకు ఆర్టీసీ బస్సులను మరింత పెంచుతామని తెలిపారు. వివిధ పర్యాటక కేంద్రాలకు కొత్త బస్సులు వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లాకు వంద ఎలక్ట్రి కల్ బస్సులు మంజూరు అయ్యాయని వివరించారు. మరిన్ని బస్సులను విశాఖపట్నం కేటాయిస్తామని చెప్పారు. ఆయనతో పాటు వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, పార్వతీపురం ఎమ్మెల్యే బూనే విజయ్‌కుమార్, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ గీత, రీజనల్ మేనేజర్ విశాఖపట్నం ఆర్టీసీ ఎం బి అప్పలనాయుడు, చీఫ్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్-16 అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ



ప్రకాశం (చైతన్యరథం): చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి (ఎన్‌హెచ్-16) పనులను ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రకాశం జిల్లా శాంతినగర్ వద్ద రహదారి అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. హైవేపై గుంతను తవ్వించి రహదారి నాణ్యతా ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. ప్రజలకు మెరుగైన రహదారులు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారులు నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీపడకుండా పనిచేయాలని అధికారులకు సూచించారు.

### నాలుగు గంటలు పాకలో ఉన్నా

## పశువులకు హాని చేయలేదు..

**- పట్టుబడ్డ పులి ఉదంతంలో ఆశ్చర్యకర విషయాలు**

**- వన్యప్రాణుల పరిరక్షణపై అవగాహన అవసరం**

రాజమండ్రి (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలం కూర్మాపురం గ్రామంలో శుక్రవారం రాత్రి ఒక పులి గుడిసె ఇంట్లోకి ప్రవేశించి అదే పాకలో సుమారు నాలుగు గంట ల పాటు విశ్రాంతి తీసుకున్నప్పటికీ సమీపంలో ఉన్న రెండు గేదెల కు ఎలాంటి హాని చేయలేదని జిల్లా అటవీ అధికారి బి.ప్రభాకర రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పులి ప్రవర్తన పూర్తిగా దాని సహజ వన్యప్రాణి లక్షణాలకు అనుగుణంగానే ఉందని స్పష్టం చేశారు. విశ్రాంతి కోసం పాకలో ఉన్న పులి, అక్కడ ఉన్న పశువులపై ఎలాంటి దాడి చేయకుండా ప్రశాంతంగా వ్యవహరిం చడం వన్యప్రాణుల సహజ స్వభావాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ ఘటన వన్యప్రాణుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచే మంచి ఉదాహరణగా నిలుస్తుందన్నారు. ఈ ఘటనకు సంబంధిం చిన వీడియోను అటవీ శాఖ సేకరించిందని తెలిపారు. ఘటన అనంతరం గ్రామ ప్రజలు ఆందోళన చెందకుండా అటవీ శాఖ, పోలీసు శాఖల సూచనలు పాటించారని, వారి సహకారంతో పరిస్థితిని పూర్తిగా నియంత్రణలోకి తీసుకువచ్చామని పేర్కొన్నా రు. గ్రామంలో నిరంతర నిఘా కొనసాగించామని తెలిపారు. పులిని అటవీ శాఖ అధికారులు విజయవంతంగా బంధించిన అనంతరం ఎలాంటి ప్రమాదం లేకుండా పరిస్థితిని సమర్థంగా నిర్వహించినట్టు జిల్లా అటవీ అధికారి వివరించారు. ప్రజలు భయాందోళనలకు గురికాకుండా వన్యప్రాణుల విషయంలో అటవీ శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ అడవిలో నివసించే వన్యప్రా ణులు వాటి సహజ లక్షణాల ప్రకారమే ప్రవర్తిస్తాయని, ఈ ఘటన లో పులి హానికరంగా ప్రవర్తించకపోవడం దానికి స్పష్టమైన ఉదా హరణ అని తెలిపారు. ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా అటవీ శాఖ, పోలీసు శాఖలు ఇచ్చే సూచనలను పాటిస్తూ సహక రించినందుకు గ్రామస్తులను అభినందించారు. అటవీ శాఖ అధికా రులు సమన్వయంతో వ్యవహరించి పులిని సురక్షితంగా బంధించ డంలో చూపిన అప్రమత్తత ప్రశంసనీయమని పేర్కొన్నారు. వన్య ప్రాణుల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రథమ లక్ష్య మని, ఇటువంటి సందర్భాల్లో సమన్వయంతో వ్యవహరిస్తే సమస్య లను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని తెలిపారు.

### కష్టానికి గౌరవం, నిబద్ధతకు

# గుర్తింపు ఇచ్చేది టీడీపీయే

- **సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సువర్ణమయం**
- **టీడీపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ ప్రమాణస్వీకార సభలో మంత్రి వాసంశెట్టి సుభాష్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు ఎప్పుడూ ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. టీడీపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడిగా బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రమాణస్వీకారోత్సవం రాజమహేంద్రవరం లోని చెరుకూరి గార్డెన్స్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సుభాష్ మాట్లాడుతూ కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గౌరవం, నిబద్ధతకు తగిన గుర్తింపు ఇచ్చేది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తల ఆధారంగా ముందుకు సాగిందని, కార్యకర్తలే పార్టీకి పునాదులని, పార్టీ కోసం అహర్నిశలూ శ్రమించే వారే భవిష్యత్ నాయకులని పేర్కొన్నారు. బొడ్డు వెంకటరమణ చౌదరి లాంటి అనుభవం, అంకితభావం ఉన్న నాయకత్వంతో తూర్పుగోదావరి జిల్లాలో టీడీపీ మరింత బలోపేతం అవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అధిష్ఠానం కార్యకర్తల కష్టాన్ని ఎన్నడూ విస్మరించదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తన కష్టాన్ని గుర్తించి జిల్లా అధ్యక్షుడిగా తనకు అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తానని, మరింత సమర్థవంతంగా పని చేస్తానని నూతన అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి వెల్లడించారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షుడు గుత్తుల సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో నూతన అధ్యక్షుడు వెంకటరమణ చౌదరికి శుభాకాంక్షలు తెలిపారు.

# దేవునికి ఎవరూ పాలకులు కాదు

**- మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి**



సింగరాయకొండ (చైతన్యరథం): దేవునికి ఎవరూ పాలకులు కాదు, మనం ధర్మకర్తలం మాత్రమే అని మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. సింగరాయకొండలో ఆదివారం జరిగిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వామివారి ఉత్సవాలు, కైంకర్యాలను ఆగమ శాస్త్రం ప్రకారం నిర్వహించాలన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు, ఆలయ అభివృద్ధికి ధర్మకర్తల మండలి కృషి చేయాలని కోరారు. వైసీపీ హయాంలో కాసుల కక్కుర్తితో తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీశారన్నారు. నెయ్యిలో కల్తీ జరిగిందని నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డే స్వయంగా ఒప్పుకుంటే... కల్తీ జరగలేదని జగన్ నిస్సిగ్గుగా అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. వేంకటేశ్వరస్వామితో పెట్టుకుంటే ఎంతటి వారైనా తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

# కొండవీడు కోట చారిత్రక వైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తాం

- **రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**
- **కొండవీడు ఘాట్ రోడ్డు నిర్మాణం అద్భుతం.. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుపై ప్రశంసల జల్లు**
- **కొండవీడు అభివృద్ధికి కేంద్రం నుంచి రూ.110 కోట్ల నిధుల సాధనకు కృషి చేస్తామని హామీ**
- **పర్యాటక క్యాలెండర్‌లో 'కొండవీడు ఉత్సవాలు' చేరుస్తామని వెల్లడి**

నరసరావుపేట (పల్నాడు జిల్లా) (చైతన్యరథం): చారిత్రక వారసత్వ సంపదకు నిలయమైన కొండవీడు కోట వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా పర్యాటకరంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలో నిర్వహిస్తున్న కొండవీడు కోట ఉత్సవాల్లో ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి కొండపై ఉన్న చెరువులో బోటింగ్ చేయడమే కాకుండా, అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను, ఫల ప్రదర్శనలను, సైకత శిల్పాలను సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు.

**అభివృద్ధి పనులపై ప్రశంసలు**

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కొండవీడు



ఘాట్ రోడ్డును చరిత్రలో నిలిచిపోయేలా తీర్చిదిద్దిన తీరును కొనియాడారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కృషిని, కలెక్టర్ కృత్తికా శుక్లా, యంత్రాంగం సమన్వయాన్ని ఆయన అభినందించారు. కొండవీడు కోటలో రాజుల కాలం నాటి 'వాటర్ మేనేజ్మెంట్' (నీటి నిర్వహణ) ప్లానింగ్ అద్భుతమని, దానిని నేటి తరానికి వివరించాల్సిన అవసరం ఉందన్నారు.

**గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు**

గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగం కుంటుబడిందని మంత్రి దుర్గేష్ విమర్శించారు. కళాకారులను, సాహిత్యాన్ని గత ప్రభుత్వం విస్మరించిందని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పర్యాటకానికి పునర్జీవం పోసిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు విజన్, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆశయాలు, మంత్రి లోకేష్ సమర్థతతో పర్యాటక రంగం పరుగులు పెడుతోందని తెలిపారు.

**పర్యాటక సర్క్యూట్‌కు నిధుల మంజూరుకు హామీ**

కొండవీడు కోట అభివృద్ధికి సంబంధించి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సమర్పించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి పంపినట్టు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కేంద్రం నుంచి రూ. 110 కోట్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొండవీడు, అమరావతి బుద్ధిస్ట్ సర్క్యూట్, కోటప్పకొండలను కలుపుతూ ప్రత్యేక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేస్తామన్నారు. పిపిపి పద్ధతిలో రిసార్టులు, స్టార్ హోటళ్ల నిర్మాణం ద్వారా ఉపాధి కల్పిస్తామని, ఇందుకోసం ఇప్పటికే రూ. 30వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని తెలిపారు.

కొండవీడు కోట ఫెస్టివల్ సందర్భంగా పర్యాటకుల కోసం ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్, ట్రెక్కింగ్ మార్గాలు, ఇతర మౌలిక వసతులపై మంత్రి దుర్గేష్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఏటా ఈ ఉత్సవాలను నిర్వహించేలా పర్యాటక శాఖ ఈవెంట్ క్యాలెండర్‌లో కొండవీడు ఉత్సవాలను పొందుపరుస్తామని స్పష్టం చేశారు. "పల్నాడు పౌరుషాల పురిటిగడ్డ" అని కొనియాడిన మంత్రి దుర్గేష్... ప్రముఖ కవి శ్రీనాథుడి పద్యాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వేలాదిగా తరలివచ్చిన సందర్శకులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

- భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- 18 నెలల్లో వేణుగోపాలుడి ఆలయం
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- ఘనంగా మూలస్థానేశ్వర కమిటీ ప్రమాణస్వీకారం
- పాల్గొన్న మరో మంత్రి పొంగూరు నారాయణ



నెల్లూరు(చైతన్యరథం): మూలాపేట మూల స్థానేశ్వర ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథులుగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణరెడ్డి, పురపాలక మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ముందుగా భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. మంత్రులకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం మంత్రుల సమక్షంలో చైర్మన్‌గా పుట్టా అజయ్‌కుమార్‌రెడ్డి, 10మంది పాలకమండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ మంత్రి నారాయణ సూచనలతో పాలకమండలి ఎంపిక జరిగింది. చైర్మన్ పుట్టా అజయ్ ,నూతన కమిటీ సభ్యులకు అభినందనలు. శైవక్షేత్రాల్లో మూలస్థానేశ్వర స్వామి ఆలయం చాలా ప్రతిష్ట కలిగిన దేవాలయం. నూతన పాలక మండలి సమష్టి కృషితో పనిచేయాలని సూచించారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఆలయాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం. ఆగమ విధానాల్లో దేవాదాయ శాఖ అధికారులు జోక్యం చేసుకోరాదన్నా రు. మంత్రి నారాయణ మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈనెల 15 నుంచి నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. 2018లో నేను మంత్రిగా ఉన్నప్పుడు ఈ ఆలయ కోనేరు అభివృద్ధికి రూ.6.80 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

**ఆనం సహకారంతో ఆలయాల అభివృద్ధి**

రూ.16.70 లక్షలతో మూలాపేటలోని వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆలయ నమూనా డిజైన్లను మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ పరిశీలించారు. నిర్మాణ పనులపై దేవాదాయశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. అనంతరం వేణుగోపాలస్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లా డుతూ ఆరునెలల క్రితం త్రిదండి చినజీయర్ చినజీయర్ స్వామి ఆలయ పునర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రధాన ఆలయంతో పాటు, నరసింహస్వామి ఆలయ ఫౌండేషన్ పూర్త యింది. ఆలయానికి నాలుగు వైపులా మాడవీధులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనుకున్న సమయానికే శాస్త్రోక్తంగా పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. మరో 18 నెలల్లో ఆలయాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని వివరించారు.

# కవులే సమాజానికి మార్గదర్శకులు

- పడవలో కవి సమ్మేళనం కొత్త ఒరవడికి నాంది
- నదీ తీరాల్లో సాహిత్య కార్యక్రమాలకు శ్రీకారం
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- బోధిసిరి నౌకలో 51 మంది కవితా గానం
- ఘనంగా కృష్ణా తీరం..కవితా హారం కార్యక్రమం




విజయవాడ(చైతన్యరథం): ప్రకృతి ఒడిలో సాగే సాహిత్య సమ్మేళనాలు సమాజానికి కొత్త దిశానిర్దేశం చేస్తాయని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొ న్నారు. ఆదివారం విజయవాడ భవానిపురం సమీపంలోని హరిత బెర్మ్ పార్కు వద్ద ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, ఏపీ పర్యాటక శాఖ, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిం చిన "కృష్ణా తీరం కవితా హారం" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి కందుల దుర్గేష్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశతో కలిసి 'బోధిసిరి' నౌకలో ప్రయాణిస్తూ 51 మంది కవులు వినిపించిన కవితలను ఆసక్తిగా ఆలకించారు. కృష్ణమ్మ అలలపైన కదులుతున్న పడవలో కవి సమ్మేళనం జరగడం ఒక కొత్త ఒరవడికి నాంది అని మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. అమ రావతి ఒడిలో ప్రవహించే కృష్ణమ్మకు ఈ తరం కవులు సమర్పిం చిన కవితా హారతి ఇది అని కొనియాడారు. త్వరలోనే నంది నాటకోత్సవాలు నిర్వహించి నంది అవార్డులను అందజేస్తామని హామీ ఇచ్చారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో మహాకవి తిక్కన విగ్రహ ఏర్పాటుపై ఇప్పటికే సీఎం చంద్రబాబుతో చర్చిం చామని, త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇదే తరహాలో పెన్నా, గోదావరి నదీ తీరాల్లో సాహిత్య కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ముఖ్యంగా దేవీపట్నం నుంచి పాపికొండలు వెళ్లే లాంచీలో త్వరలోనే కవి సమ్మేళనం నిర్వహిస్తామ న్నారు. సమకాలీన సమాజంలోని అట్టడుగు వర్గాల ఆవేదనను ప్రతిబింబిం చేలా సాగిన ఈ కవితలను వీడియో డాక్యుమెంటేషన్ ద్వారా డిజిటలైజ్ చేసి భావితరాలకు అందించనున్నట్లు తెలిపారు. కవులు, కళాకారుల ఆత్మ గౌరవాన్ని కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఏపీ, తెలంగాణ, ముంబై నుంచి వచ్చిన 51 మంది కవులను మంత్రి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం, మల్లెతీగ సంస్థ ప్రతినిధులు, సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

**సమాజం బతకాలంటే సాహిత్యం బతకాలి..**

ఏపీ సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి మాట్లాడుతూ ఒక జాతి బతకాలంటే భాష బతకాలి, సమాజం బతకాలంటే సాహిత్యం బతకాలి.. చరిత్ర అనేది రాజుల శాసనాల నుంచి కాదు.. కవుల పద్యాల నుంచి తెలుసుకున్న చరిత్రమనదని పేర్కొన్నారు. నది భూమిని సస్యశ్యామలం చేస్తుంటే.. కవులు మనుషుల మనసులను సస్యశ్యామలం చేస్తారని పేర్కొన్నారు. వేమన పద్యాలు, సుమతీ శతకం అందించే జ్ఞానం ప్రపంచమంతా తిరిగినా దొరకదని, సాహిత్యం అనేది తరతరాలకు విజ్ఞాన వారధి అని పేర్కొన్నారు. నేటితరం కవిత్వాన్ని కాలగర్భంలో కలిసి పోకుం డా భద్రపరిచి ముందుతరాలకు అందించేందుకు రికార్డు చేయా లనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, యేమినేని వెంకటరమణ, చొప్పా రాఘవేంద్రశేఖర్, కె.సంపత్, వై.డి.ఆనంద్, పి.చిదంబరం, బత్తిన అగస్త్యేశ్వరరావు, విష్ణుభొట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో సీఎం సహాయనిధి చెక్కు అందజేత



మంగళగిరి (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును టీడీపీ నాయకులు ఆదివారం లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందజేశారు. మంగళగిరి పట్టణంలోని వెజిటేబుల్ మార్కెట్‌కు చెందిన వట్లూరి యశోదకుమారికి మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 41,014 వేల విలువైన చెక్కు మంజూరు కాగా ఆ చెక్కును టీడీపీ నాయకులు లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందజేశారు. చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ ఫండ్ అండగా నిలుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, సీఎం చంద్రబాబు అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు అధ్యక్షులు వంగర సదాశివరావు, 9వ వార్డు ప్రధాన కార్యదర్శి అనుముల శ్రీనివాసరావు, నందం బాబురావు, పందిరి వెంకన్న బాబు, అక్కల హరిబాబు, కొండవీటి రాంకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# 14, 15 తేదీల్లో పాకల బీచ్ ఫెస్టివల్

- అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం
- రెండు రోజుల పాటు క్రీడలు, ఎగ్జిబిషన్, లేజర్ షో, సాంస్కృతిక ప్రదర్శనలు
- ప్రకాశం జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం
- మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



ప్రకాశం/సింగరాయకొండ (చైతన్యరథం): రాష్ట్రంలోని 100 ప్రముఖ పర్యాటక బీచ్‌ల్లో పాకల బీచ్‌ను ఒకటిగా అభివృద్ధి చేశామని, ఈ నెల 14, 15 తేదీల్లో పాకల బీచ్ ఫెస్టివల్‌ను అద్భుతంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకల బీచ్‌లో జరిగే బీచ్ ఫెస్టివల్ ఆడియో-వీడియో (ఏవీ)ని ఆదివారం ఉదయం ఆయన కలెక్టర్ పి.రాజాబాబు, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీలతో కలిసి విడుదల చేశారు. అనంతరం బీచ్ లో పారిశుధ్య పనుల్లో స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ... 2014-19 మధ్య కాలంలో విశాఖపట్నం బీచ్ మాదిరిగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఆ బీచ్ లో వున్న విధంగా పారమిట్ వాల్, సిమెంట్ రోడ్డు నిర్మాణానికి అప్పటి జిల్లా కలెక్టర్‌తో చర్చించి నిధులు మంజూరు చేయించి నిర్మాణం చేపట్టామన్నారు. పాకల బీచ్‌ను పర్యాటక ప్రాంతంగా గుర్తించి యోగాంధ్ర నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ప్రోమోగా వాడుకున్నామన్నారు. రెండు రోజుల పాటు జరిగే బీచ్ ఫెస్టివల్‌లో హెలికాప్టర్ రైడింగ్, బోట్ రైడింగ్, పారా రైడింగ్, బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ వంటి క్రీడలతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వివరించారు. ఈ బీచ్‌ను అభివృద్ధి చేసిన తర్వాత జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో సందర్శకులు వస్తున్నారన్నారు. గత నెలలో సంక్రాంతి సమయంలో రోజుకు సుమారు 10వేల మంది వరకు బీచ్‌కు వచ్చారన్నారు. బే వాచ్ టవర్ ఏర్పాటు చేసి వచ్చే సందర్శకులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో ఈ సంవత్సరం ఒక్క మరణం కూడా సంభవించలేదని గుర్తు చేశారు. అత్యంత సురక్షిత బీచ్‌గా పాకల బీచ్‌ను అభివృద్ధి చేశామన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పాకల బీచ్ ప్రాముఖ్యతను తెలియ చేసే కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావుచే 9వ తేదీన ఒంగోలులో కర్టన్‌రైజర్ ప్రోగ్రాం, 10వ తేదీన సంబంధిత శాసన సభ్యుల ఆధ్వర్యంలో కందుకూరు, కనిగిరి, పొదిలిల్లో 2కే రన్ నిర్వహిస్తామన్నారు. జిల్లా ప్రజలు కుటుంబసమేతంగా ఫెస్టివల్‌కు హాజరై సంతోషంగా గడపాలని పిలుపునిచ్చారు.

# అత్యుత్తమ ప్రమాణాలతో హెరిటేజ్ ఉత్పత్తులు

**- నాణ్యతలో ఎలాంటి రాజీ లేదు**

**- సాక్షి మీడియా అసత్య వార్తలను ఖండిస్తూ ప్రకటన జారీ చేసిన హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్**

హైదరాబాద్ (చైతన్యరథం): హెరిటేజ్ పెరుగులో వెన్న లేదంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఆ సంస్థ తిప్పికొట్టింది. హర్యానాలో ఉత్పత్తి చేసిన పెరుగులో వెన్నశాతం లేదంటూ సాక్షి. మీడియాలో వచ్చిన కథనాన్ని ఖండిస్తూ ఆ సంస్థ ప్రకటన జారీ చేసింది. ఎలాంటి అవగాహనా లేకుండా సాక్షి పత్రికలో ఈ అసత్య కథనాన్ని ప్రచురించారని పేర్కొంటూ హెరిటేజ్ ఫుడ్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సాంబమూర్తి ఈ ప్రకటన జారీ చేశారు. ఉత్పత్తుల తయారీలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటించే హెరిటేజ్ ఫుడ్స్‌కు తమ ఉత్పత్తుల్లో వెన్న శాతాన్ని తగ్గించే ఆలోచన ఏమాత్రం లేదని స్పష్టం చేసింది. పాఠకులను, వినియోగదారులను తప్పుదారి పట్టించేలా ఆ కథనాన్ని ప్రచురించారని ప్రకటనలో తెలిపింది. గత ఏడాది డిసెంబరు 18 నాటి నోటీసును హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ గురుగ్రామ్‌లోని ఫుడ్ సేఫ్టీ అప్పీలేట్ ట్రైబ్యునల్‌లో అప్పీలు చేసి స్టే ఉత్తర్వులు పొందినట్టు ప్రకటనలో తెలిపింది. విచారణ పూర్తి అయ్యేంత వరకూ ఆ జరిమానాను కూడా ట్రైబ్యునల్ నిలిపి వేసినట్టు వెల్లడించింది.

వివిధ ఉత్పత్తుల తయారీలో నాణ్యతలో ఎలాంటి రాజీలేని ప్రక్రియను హెరిటేజ్ చేపడుతుందని.. అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తుందని తెలియచేసింది. వాస్తవానికి నమూనా సేకరణలో సరైన విధానాలను పాటించలేదని... ఈ ప్రక్రియలో విధానపరమైన లోపాలు ఉన్నట్టు హెరిటేజ్ ఆక్షేపించింది. ఈ నమూనాలను సీల్ చేసిన ప్యాకింగ్ నుంచి తీసుకున్నారా లేక ఇతర నమూనాల నుంచి సేకరించారా అన్న అంశంపై ఎలాంటి స్పష్టతా లేదని వెల్లడించింది.

ల్యాబ్ నివేదిక ప్రకారం ఎస్ఎస్ఎఫ్ స్థాయి నిర్దేశించిన ప్రమాణాల కంటే ఎక్కువగానే ఉన్నట్టు తేలిందని... వెన్న శాతాన్ని తగ్గించి వాణిజ్యపరంగా లాభపడే ఉద్దేశం ఏమాత్రం లేదని ఆ సంస్థ తెలియచేసింది. హెరిటేజ్ ఉత్పత్తుల కారణంగా ప్రజారోగ్యానికి ఎలాంటి ప్రమాదమూ లేదని తేల్చి చెప్పింది. లక్షలాది మంది రైతులు, వేలాది మంది ఉద్యోగులు, ఫ్రాంచైజీలు, పంపిణీదారులు, ఏజెంట్ల అవిశ్రాంత కృషితో గడచిన 33 ఏళ్లుగా అత్యధిక నాణ్యతా ప్రమాణాలతో పాలు, పాల ఉత్పత్తులకు కూడా హెరిటేజ్ బ్రాండ్ నిలిచి ఉందని తెలియ జేసింది. దాదాపు 10 వేల గ్రామాల్లోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో పాటు పాడి పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాలకు హెరిటేజ్ కార్యకలాపాలకు ఆసరాగా నిలుస్తున్నాయని ప్రకటనలో పేర్కొంది. హెరిటేజ్ ప్రతిష్టను దెబ్బతీసేలా తప్పుదారి పట్టించేలా ఉన్న ప్రచారాలను విశ్వసించవద్దని హెరిటేజ్ ఫుడ్స్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

# కల్తీ నెయ్యిపై జగన్ డైవర్షన్ పాలిటిక్స్

**- ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ధ్వజం**



ఏలూరు (చైతన్యరథం): తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి ఉపయోగించిన వ్యవహారంపై ఏలూరు జిల్లా కైకలూరు ఎమ్మెల్యే (బీజేపీ) కామినేని శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదివారం ఏలూరులో మీడియా సమావేశంలో గత ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. కల్తీ నెయ్యి వ్యవహారం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందు వుల మనోభావాలు దెబ్బతిన్నాయని కామినేని ఆవేదన వ్యక్తం చేశారు. పవిత్రమైన తిరుమల ప్రసాదం విషయంలో ఇంతటి అపచారం జరగడం క్షమించరాని నేరమని అన్నారు. లడ్డూ వ్యవహారం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి వైసీపీ నాయకు లు కులాల అంశాన్ని తెరపైకి తెస్తున్నారని కామినేని ఆరోపించారు. 'తప్పు చేశారు కాబట్టే, దాని నుంచి తప్పించు కోవడానికి వైసీపీ నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. లడ్డూ ఇష్యూను పక్కదారి పట్టించేందుకే (కమ్మ-కాపు కులాల ప్రస్తావన తెస్తున్నారు' అని విమర్శించారు. గత ఎన్నికల్లో వైసీపీ 11సీట్లకే పరిమితమైందని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ఆ పార్టీకి ఆ 11 సీట్లూ రావని కామినేని జోస్యం చెప్పారు. తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని, ప్రజలు వైసీపీ వైఖరిని గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు.

# నేడు ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎన్నికలు

**రేపు ఓట్ల లెక్కింపు..ఫలితాల ప్రకటన - రిటర్నింగ్ అధికారిగా చక్రధర్‌బాబు**


విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలోని 56,374 మంది నమోదిత వైద్యులు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ (ఏపీఎంసీ -2026 ఎన్నికల్లో పాల్గొననున్నారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల ద్వారా మొత్తం 13 మంది సభ్యులను ఎన్నుకోనున్నారు. 84 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ ఎన్నికల కోసం https: //apmc.ap.gov.in ద్వారా సోమవారం ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో ఓటింగ్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఎన్నికలలో ఓటర్ల సహాయార్థం చాటబోట్ [chatbot (APMC Chunav bot)], హెల్ప్‌డెస్క్-help desk (9000780707, 9154032 856)ను ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్‌బాబును రిటర్నింగ్ అధికారిగా నియమిం చింది. ఓట్ల లెక్కింపు 10వ తేదీ ఉదయం 11.00 గంటల నుంచి ఉంటుంది. అనంతరం ఫలితాలు ప్రకటిస్తారు. అర్హత గల నమోదిత వైద్యులు అందరూ నిర్ణీత సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కల్తీ నెయ్యి నిజం.. మహాపచారం

- **అందులో ప్రమాదకర రసాయనాలు..యాసిడ్స్..**
- **57.56 లక్షల కిలోల పామ్ నూనె, పామ్ కెర్నల్**
- **ఢిల్లీలోని అరిస్టో కెమికల్స్ సంస్థ నుంచి కొనుగోలు**
- **సిట్ ఛార్జిషీట్‌లో భయంకరమైన అంశాలు**
- **భక్తుల మనోభావాలు, ప్రాణాలతో చెలగాటం**

కల్తీ నెయ్యిలో ప్రమాదకర రసాయనాలు, యాసిడ్స్ వినియో గించినట్లు సీబీఐ సిట్ ఛార్జిషీట్‌లో వెల్లడించింది. పామ్ కెర్నెల్‌ను లారిక్, మైరిస్టిక్, ఫామిటిక్ యాసిడ్స్‌తో తయారు చేస్తారు. 44% వరకూ పామ్ నూనె, మాంసం, పాల ఉత్పత్తులు, జంతువుల కొవ్వులను కలిపి తయారు చేసిన పామిటిక్ యాసిడ్, ఆపామిటిక్ యాసిడ్‌ను లారిక్/మైరిస్టిక్ యాసిడ్స్‌తో కలిపి తయారు చేసిన పామ్ కెర్నెల్‌ను, పామ్ నూనెను 57.56 లక్షల కిలోలను కొని కల్తీ నెయ్యికి ఉపయోగించగా దానినే సరఫరా చేయగా ఆ నెయ్యితోనే వెంకటేశ్వరస్వామి వారి లడ్డూలు తయారు చేశారు. పాల ఉత్పత్తు లు వాడకుండా మొత్తం రసాయనాలు, యాసిడ్స్ వాడి తయారు చేసిన కల్తీ నెయ్యి తో లడ్డూలను తయారు చేశారు, భక్తుల మనోభావాలు, ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి మహా పాపానికి ఒడిగట్టారు. కల్తీ నెయ్యి కాదని క్లీన్‌చిట్ ఇచ్చుకుంటూ కారు కూతలు కూస్తున్న జగన్‌కు, వైకాపా నాయకులు బుకాయించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కల్తీ నెయ్యి తయారీదారులు పామాయిల్, పామ్ కెర్నెల్ ఆయిల్ లాంటి చౌక రకం నూనెలు, నెయ్యిలా కనిపించేలా చేసేందుకు అచ్చం నెయ్యిని పోలేలా రంగు, రుచి, వాసన, రంగు వచ్చేలా చేసేందుకు లబ్సా, లాక్టిక్ యాసిడ్ వాడుతుంటారు. కల్తీ నెయ్యి తయారీలో వీటిని వాడేందుకు భోలేబాబా డైరెక్టర్లు పొమిల్ జైన్, విపిన్ జైన్ ఎక్కడె క్కడి నుంచి ఏయే రసాయనాలు కొన్నారో అభియోగ పత్రంలో సిట్ వెల్లడిం చింది. లడ్డూల తయారీలో కల్తీ నెయ్యి వాడేందుకే భోలేబాబా లబ్సా అనే రసాయనాన్ని కొన్నట్లు స్పష్టమవుతోంది. లబ్సా (లీనియర్ ఆల్కైల్ బెంజీన్ సల్ఫోనిక్ యాసిడ్) అనే రసాయనాన్ని ఈ ముఠా కల్తీ నెయ్యి తయారీలో వినియోగించారు. లబ్సాను వాషింగ్ పౌడర్లు, వాషింగ్ లిక్విడ్లు, డిష్వాష్ లిక్విడ్లు, ఫ్లోర్ క్లీనర్లు, టాయిలెట్ క్లీనర్ల తయారీతో పాటు పారిశ్రామిక రంగంలో, క్లీనింగ్, ఆయిల్, గ్రీజు మరకలను తొలగించేందుకు ఉపయోగి స్తారు. పురుగుమందులు, క్రిమిసంహారకాల్లోని రసాయనాలు నీటిలో సమానంగా కలిసేలా చేయడంలో ఎమల్సిఫయర్ దీన్ని వాడతారు. ఇది అత్యంత ప్రమాదకరమైన రసాయనం. తిరుమ లకు సరఫరా కోసం లక్షల కిలోల కల్తీ నెయ్యి తయారు చేసిన భోలేబాబా డెయిరీ డైరెక్టర్లు అందుకోసం వివిధ రసాయనాలు కొన్నట్లు సిట్ దర్యాప్తులో తేల్చింది. అందులో భాగంగా ఢిల్లీలోని అరిస్టో కెమికల్స్ నుంచి 8,900 కిలోల లాక్టిక్ యాసిడ్, లబ్సా/ యాసిడ్ స్లర్రీ కొన్నారు. వాషింగ్ లిక్విడ్, క్లీనర్ల తయారీలో వాడే ప్రమాదర రసాయనమిది.

కల్తీ నెయ్యి తయారీకి 57.56 లక్షల కిలోల పామ్ నూనె, పామ్ కెర్నెల్ ఆయిల్‌తో పాటు 8.90 లక్షల కిలోల ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్, లాక్టిక్ యాసిడ్ ఫుడ్ గ్రేడ్, మోనోగ్లిజరైడ్స్, లబ్సా సహా వివిధ రసాయనాలను భోలేబాబా డెయిరీ కొన్నట్లు సిట్ గుర్తించిం ది. పామాయిల్, పామ్ కెర్నల్ ఆయిళ్లతో బీటా-కెరోటిన్, ఎసిటిక్ యాసిడ్ ఫుడ్ గ్రేడ్, మోనోగ్లిజరైడ్స్ సహా పలు రసాయనాలు కలిపి కల్తీ నెయ్యి తయారు చేసినట్లు సిట్ తేల్చింది. ల్యాబ్‌లో పరీక్షించే టప్పుడు అది నెయ్యేనని తప్పుడు ఫలితాలు వచ్చేలా చేసేందుకు..నెయ్యి వాసన వచ్చేలా చేసేందుకు ఈ రసాయనాలను కలిపినట్లు అభియోగ పత్రంలో వెల్లడించారు. ఈ రసాయనాల సరఫరాదారులను కూడా ఈ కేసులో నిందితులుగా చేర్చారు. దీని ని బట్టి లబ్సానూ కల్తీనెయ్యి తయారీలో వినియోగించినట్లు స్పష్ట మవుతోంది. కల్తీ నెయ్యి కోసం కాకపోతే ఒక సాధారణ డెయిరీకి వేల కిలోల లబ్సా అవసరం ఉండదు. భోలే బాబా డెయిరీ లబ్సా కొన్నట్లు గుర్తించింది.




**లబ్సా ఆరోగ్యానికి హానికరం..ప్రాణాలకు ముప్పు**

జీర్ణాశయ సమస్యలు, కాలేయ వ్యాధులు, పేగులకు గాయాలయ్యే ముప్పు ఈ కల్తీ నెయ్యి తింటే ఉంటుంది. ఆయిల్ అండ్ పెట్రో కెమికల్స్ రంగంలో చమురు బావులను శుభ్రం చేయడానికి, డ్రిల్లింగ్ ఫ్లూయిడ్స్‌లో లబ్సాను వాడుతారు. వస్త్ర పరిశ్రమలో క్లీనింగ్, వెట్టింగ్ ఏజెంట్‌గా, ఫ్యాబ్రిక్ ప్రాసెసింగ్‌లో వినియోగిస్తా రు. ఇది అత్యంత ప్రమాదకరమైన రసాయనం. ఆహారభద్రత, ప్రమాణాల చట్టం-2006 ప్రకారం ఇలాంటి హానికర రసాయనా లను ఆహార ఉత్పత్తుల్లో వాడటం నిషేధం. నెయ్యి, పాలు సహా ఏ ఆహార ఉత్పత్తుల తయారీలోనూ లబ్సాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించకూడదు. ఇది ఆరోగ్యానికి చాలా హానికరం. లబ్సా కలిసిన నెయ్యిని వినియోగిస్తే జీర్ణాశయ సమస్యలు, కాలేయ వ్యాధులు వచ్చే అవకాశం, పేగులకు గాయాలయ్యే అవకాశం ఉంది. దీర్ఘకాలంలో క్యాన్సర్ లాంటి రోగాలు వచ్చే ప్రమాద ముం ది. మానవ ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమైన, ఆహార ఉత్ప త్తుల తయారీలో నిషేధించిన ఇంతటి ప్రమాదకర రసాయనాలు, యాసిడ్స్‌ను కల్తీ నెయ్యి తయారీలో భోలేబాబా డెయిరీ వినియో గించినట్లు స్పష్టమైంది. క్లీన్‌చిట్ అంటూ బుకాయించుకుంటూ జగన్ అండ్ కో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తుండటం సిగ్గుచేటు.

**- తోపూరి గంగాధర్,**
సమాచార హక్కు సంఘం జాతీయ అధ్యక్షుడు,
టీడీపీ సమాచార హక్కు విభాగ అధిపతి, రీసెర్చ్ కమ్యూనికేషన్ కమిటీ



# ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సమావేశంలో నేతలు



విశాఖపట్టణం, (చైతన్యరథం): విశాఖ లో జరిగిన 'నోబుల్ టీచర్స్ అసోసియేషన్' రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. టీడీపీ ఆవిర్భావం నుంచే ఉపాధ్యాయులకు అండగా నిలుస్తోందని, గతంలో చంద్రబాబు నాయుడు హయాంలో రికార్డు స్థాయిలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని కొనియాడారు. ఇదే సమయంలో సంఘం ప్రతినిధులు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నేతల దృష్టికి తీసుకురాగా, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చిత్తశుద్ధితో పరిష్కరిస్తామని చిరంజీవిరావు హామీ ఇచ్చారు. ప్రభుత్వ విద్యా విధానాలు క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలయ్యేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నేతలు శ్రీనివాస రాజు, బొనిగల హైమారావు, రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.



# సీఎం సహాయ నిధి పంపిణీ

## చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గణబాబు

విశాఖపట్టణం, (చైతన్యరథం):ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆనందమైన సమసమాజం నిర్మాణం, అత్యుత్తమైన అభివృద్ధి సాధ్యం. కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలైతే కుటుంబం మొత్తం ఎంత కలత చెందుతుందో తెలిసిన వ్యక్తిగా మీకు కష్టం ఎదురైతే మీ కుటుంబానికి పెద్దకొడుకు గా ఉంటామని ఇచ్చిన మాట నిలుపుకుంటూ హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం మా వంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ప్రభుత్వ విప్ గణబాబు ద్వారా 57 వ వార్డు గౌరీ నగర్‌కి చెందిన మల్లారెడ్డి శ్రీనివాస్‌రావుకు 34,100 రూపాయలు,58 వ వార్డుకు చెందిన సురూ శకుంతలమ్మకు 43,727 రూపాయలను చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల పాలిట పెన్నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి

## చెక్కును అందజేసిన కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి



పార్వతీపురం, (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలం ఎం అల్లువాడ గ్రామానికి చెందిన రౌతు మల్లేశ్వరి అనారోగ్యానికి గురైన విషయం కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి దృష్టికి రావడంతో, ఆమెకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 40,227/- చెక్కును ఎమ్మెల్యే గుమ్మలక్ష్మీపురంలోని తన క్యాంపు కార్యాలయంలో బాధితులకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన ప్రతి ఒక్కరికీ సహాయ చర్యలు తీసుకుంటామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇలాంటి బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించడం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటశాల వర్ధంతి

పెనుకొండ, (చైతన్యరథం): అమరగాయకుడు పద్మశ్రీ ఘంటశాల వెంకటేశ్వరరావు 53వ వర్ధంతి సందర్భంగా పెనుకొండ పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఘంటశాల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంత్రి సవిత మాట్లాడుతూ, తెలుగు సంగీత ప్రపంచానికి ఘంటశాల గారు అందించిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. వారి స్వర మాధుర్యం, భావవ్యక్తీకరణ తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కళాకారులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నేత కుటుంబానికి ఆర్థిక సాయం

## కుటుంబానికి అందజేసిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

కొత్తవలస, (చైతన్యరథం): కొత్తవలస మండలం చిన్నిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల గారి కుటుంబానికి ముఖ్య అనుచరుడైన వనము ఈశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మరణించిన విషాద సంఘటన నేపథ్యంలో మరణించిన వనము ఈశ్వరరావుకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ బీమా పరిహారం విడుదలయింది. ఐదు లక్షల రూపాయలను స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి నేరుగా తన చేతుల మీదుగా మరణించిన వ్యక్తి కుటుంబానికి అందచేసి, మానవతా భావాన్ని ప్రదర్శించారు. తెలుగుదేశం పార్టీ సభ్యులకు ఉన్న బీమా సదుపాయం ఇటువంటి కష్ట సమయాల్లో కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని, పార్టీ నాయకులు తమ సభ్యుల పట్ల ఉన్న బాధ్యాత్మక భావాన్ని ఈ సందర్భం స్పష్టంచేసింది. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి నక్కరాజు చిన్నరాము, చిన్నిపాలెం టీడీపీ నాయకులు సీమురుసు పైడిరాజు, వనము వెంకట సత్యం, వనము సన్యాసి నాయుడు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.





# బలివేక్షేత్రంలో శివరాత్రికి పకడ్బందీ ఏర్పాట్లు

## అధికారులకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పిలుపు

దెందులూరు, (చైతన్యరథం): పెదవేగి మండలం నడిపల్లి పంచాయతీ పరిధిలో రూ. 70లక్షల రూపాయల ఉపాధి నిధులతో బీసీ రోడ్ నుంచి తమిళం బ్రిడ్జి వరకు నిర్మించిన బీటీ రోడ్డును దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం బలివే బ్రిడ్జి వద్ద మహాశివరాత్రి ఏర్పాట్లను అధికారులతో కలిసి సమీక్షించారు. ప్రమాదవశాత్తు గత ఏడాది జరిగిన ఉత్సవాల్లో తమ్మిలేరులో ఇద్దరు వ్యక్తులు మృత్యువాత పడిన దుర్ఘటన నేపథ్యంలో, ఈసారి శివరాత్రి ఏర్పాట్లకు మరింత పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన సిబ్బందిని కూడా నియమించేల చర్యలు చేపట్టాలంటే ఏలూరు రేంజ్ పోలీస్ ఐజి అశోక్ కుమార్‌ను ఫోన్ ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన బలివే పుణ్యక్షేత్రానికి మహాశివరాత్రి సందర్భంగా లక్షలాదిమంది భక్తులు కృష్ణా జిల్లా, తెలంగాణ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సహా అనేక ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అటువంటి బలివే పుణ్యక్షేత్రానికి తరలివచ్చే భక్తులకు అదేవిధంగా నిత్యం నూజివీడు నియోజకవర్గం నుంచి దెందులూరు నియోజకవర్గం లోకి విద్యా ఉపాధి ఇతర అవసరాల నిమిత్తం ప్రయాణించే విద్యార్థులు, రైతులు సమీప గ్రామ ప్రజల సౌకర్యార్థం ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి 70 లక్షల రూపాయల నిధులతో ప్రధాన రహదారి నుంచి తమ్మిలేరు బ్రిడ్జి వరకు నూతనంగా తారు రోడ్డు నిర్మించడం జరిగిందని తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పోలీస్ రెవెన్యూ సహా ఇతర శాఖల అధికారులు అంతా సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. రహదారికి సమీపంలోనే ద్విచక్ర మరియు ఇతర వాహనాలకు పార్కింగ్ ప్లేస్ లో కేటాయింపుతో పాటు భక్తులకు త్రాగునీరు అందించడం పారిశుద్ధ్య నిర్వహణ, జన సమర్థ ప్రాంతాల్లో రద్దీ ఏర్పడకుండా చూడటంతో పాటు మెడికల్ క్యాంపులు నిర్వహణ తహ పలు అంశాలు సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గత ఏడాది జరిగిన ఉత్సవాల్లో దురదృష్టవశాత్తు తమ్మిలేరులో ఇద్దరు మృత్యువాత పడిన దుర్ఘటన నేపథ్యంలో పోలీస్ శాఖ అధికారులు ఈ ఏడాది జరిగే ఉత్సవాలకు మరింత అదనపు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని భారీగా తరలిరానున్న భక్తులు నేపథ్యంలో అవసరమైన పోలీస్ బందోబస్తును ముందస్తుగా సిద్ధం చేసేందుకు చర్యలు చేపట్టాలని ఐజి అశోక్ కుమార్‌ను కోరారు.. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బలివే పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ సహా స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు సైతం సేవలు అందిస్తారని, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికార యంత్రాంగం, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు అందరు సమష్టి సహకారంతో శివరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ఘనంగా జరిగేలా ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రెవెన్యూ డివిజనల్ అధికారి అచ్యుత అంబరీష్, పెదవేగి సర్కిల్ ఇన్స్పెక్టర్ చిన్నం రాజశేఖర్, దెందులూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గారపాటి రామసీత, బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, విజయరాయి సొసైటీ చైర్మన్ బొప్పన సుధా, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలపాటి రాంప్రసాద్, పెదవేగి సొసైటీ చైర్మన్ తాత సత్యనారాయణ, మండల పార్టీల అధ్యక్షులు ఈదుపుగంటి అనిల్, నంబూరు నాగరాజు, మరడాని రవి సహా పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రజాభిమానాన్ని చూరగొన్న టీఎన్టీయూసీ

## ఉత్తరాంధ్ర జోన్ టీఎన్టీయూసీ సమావేశంలో వక్తల కితాబు

విశాఖపట్టణం, (చైతన్యరథం): విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉత్తరాంధ్ర జోన్ తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్ బాబు దువ్వవరపు రామారావు, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి టీఎన్టీయూసీ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, వివిధ పరిశ్రమల కార్మిక సంఘాల ప్రతినిధులు, అంగన్వాడి, ఆశా, మిడ్డే మీల్ వర్కర్లు సహా అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. రఘురామరాజు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో కార్మికులపై జరిగిన వివక్షకు వ్యతిరేకంగా టీఎన్టీయూసీ బస్సుయాత్ర, పాదయాత్రల ద్వారా ప్రజలను చైతన్యపరచి పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. రానున్న రోజుల్లో అన్ని వర్గాల కార్మికులకు అండగా నిలుస్తుందని, అంగన్వాడి, ఆశా, మిడ్డే మీల్ వంటి రంగాలలో సంఘాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. దువ్వవరపు రామారావు మాట్లాడుతూ, లోకేష్ బాబు పార్టీ కార్యక్రమాల పర్యవేక్షణ చేపట్టిన తర్వాత అనుబంధ సంఘాలపై ప్రజల్లో మంచి అభిప్రాయం ఏర్పడిందని తెలిపారు. మేడే ఉత్సవాలు సహా పార్టీ కార్యక్రమాలను ముందుండి నిర్వహించినందువల్లే పార్టీ ఘన విజయం సాధించిందని అన్నారు. రానున్న రోజుల్లో సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవులు వచ్చేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేక అతిథి పరుచూరి అశోక్ బాబు మాట్లాడుతూ, “మీరు పార్టీ బలంతో కాకుండా, పార్టీకి బలంగా ఉండాలన్నారు. మీ బలం మీ సభ్యత్వంలో ఉంటుంది” అని సూచించారు. కార్మికుల న్యాయం కోసం అవసరమైతే సొంత పార్టీ ప్రభుత్వంతో కూడా పోరాడాలని, అప్పుడే నిజమైన కార్మిక నాయకులుగా ఎదుగుతారని అన్నారు. కార్మికుల పక్షాన నిలబడకుండా ఉంటే నాయకులుగా ఎదగలేరని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న మూడు లక్షల మంది మహిళా కార్మికులను ౧చీఖజలోకి తీసుకువచ్చి సంఘాలను ఏర్పాటు చేసి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రెండేళ్లలో టీఎన్టీయూసీని మరింత బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్ మాట్లాడుతూ, ఉత్తరాంధ్రలోని అన్ని సంఘాలకు పార్టీ తరపున పూర్తి మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు విల్లా రామ్మోహన్ కుమార్ , శివాజీ, మాసవరపు అప్పలనాయుడు, విశాఖ జిల్లా అధ్యక్షులు నక్క లక్ష్మణరావు గారు, ప్రధాన కార్యదర్శి కొర్రాయి నాగార్జున రావు, విజయనగరం జిల్లా అధ్యక్షులు జగన్నాథరావు, అరకు అధ్యక్షులు మండేపూరి స్వామి, పార్టీ కార్యాలయ కార్యదర్శి బండారు అప్పారావు, అనకాపల్లి జిల్లా నాయకులు, రోశీగలి గోపాలకృష్ణ, బోజంకి సూర్యనారాయణ, నమ్మి సింహాద్రి, ఉప్పిలి రామకృష్ణ, పంచదార ఉగ్రహం, బలి రెడ్డి సత్య నారాయణ, చింతలపూడి శివకుమార్,డాక్యార్డ్, స్టీల్ ప్లాంట్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, అంగన్వాడి నాయకులు పాల్గొన్నారు.





ఇర్రిపాక శివ కేశవుల క్షేత్రంలో

## వైభవంగా సత్యనారాయణ స్వామి కళ్యాణం

జగ్గంపేట (చైతన్యరథం): జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఈనెల 7 ,8 ,9 తేదీలలో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా రెండవరోజు ఆదివారం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దివ్య కళ్యాణం, అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో అన్నవరం నుండి తీసుకొచ్చిన ఉత్సవ విగ్రహాలకు అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాలు అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో జరపగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి దంపతుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మనందరి ప్రత్యక్ష దైవం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దివ్య కళ్యాణం నిర్వహించుకుంటున్నామని ఆ స్వామివారి కృప కటాక్షాలు మనందరి పైన ఉండాలని ఈ మహత్కార్యాన్ని తలపెట్టడం జరిగిందని రేపు శ్రీశైలం శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామివారి దివ్య కళ్యాణం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి కూడా భక్తులందరూ హాజరై జయప్రదం చేయాలని అన్నారు. వేలాదిగా హాజరైన భక్తులందరికీ అన్నవరం సత్యనారాయణ స్వామి వారి ప్రసాదం పాకెట్స్ పంపిణీ చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పిలుపు

విజయనగరం, (చైతన్యరథం): జిల్లాలో త్వరలో జరుగనున్న గొర్రెల సహకార సంఘాల ఎన్నికల సందర్భంగా ఆదివారం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గ్రామం డివిజన్ స్థాయిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములుగా చేసుకుంటూ, ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నూతనంగా సంఘాలను ఏర్పాటు చేసి గొర్రెల సహకార సంఘాల ఎన్నికలలో ఘన విజయం సాధించడమే లక్ష్యంగా అందరం కలిసి పని చేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు.



# పుచ్చలపల్లి వారసుడిగా ఈడ్పుగంటి సుందరయ్య చిరస్మరణీయుడు

## విగ్రహావిష్కరణలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



దెందులూరు, (చైతన్యరథం): పెదవేగి మండలం విజయరాయి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ ఈడుపుగంటి సుందరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం ఉదయం నడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బలివే బ్రిడ్జి వద్ద అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సుందరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సుందరయ్యతో తమకున్న జ్ఞాపకాలను నాయకులు, కుటుంబ సభ్యులు మరోసారి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ “కమ్యూనిస్టు పార్టీ నాయకులైన పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఈడుపుగంటి నాగభూషణం కు సుందరయ్య అనే పేరు నామకరణం చేశారని, అదే స్ఫూర్తితో ఈడుపుగంటి సుందరయ్య కూడా ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయేలా జీవించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులుగా, విజయరాయి గ్రామ ఉపసర్పంచ్ గా, విజయరాయి సొసైటీ చైర్మన్‌గా ఆయన నిర్వహించిన ప్రతి బాధ్యతలను నీతి నిబద్ధతతో పనిచేసి ఆ పదవులకు సైతం మరింత గౌరవం తెచ్చిన వ్యక్తి ఈడ్పుగంటి సుందరయ్య అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.. సుందరయ్యతో తనకు మూడు దశాబ్దాలపైగా ఎంతో అనుబంధం ఉందని, రాజకీయంగా పార్టీ పరంగానే కాకుండా తనతో ఎంతో వ్యక్తిగత సాన్నిహిత్యం కలిగిన వ్యక్తి సుందరయ్య అని అటువంటి మహనీయుని విగ్రహాన్ని, ఆయన పేరుతో నిర్మించిన సుందరయ్య ఘాట్‌ను ఆవిష్కరించే సదవకాశం తనకు దక్కడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, ప్రజలందరి కోరిక మేరకు త్వరలోనే బలివే బ్రిడ్జి కు సుందరయ్య వారిధిగా నామకరణం చేసే విధంగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య సతీమణి ఈడుపుగంటి లక్ష్మీ సుందరయ్య, ఆయన కుమారుడు టీడీపీ నాయకులు ఈడుపుగంటి గిరిబాబు, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీత, బిజెపి జిల్లా అధ్యక్షుడు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ గారు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, విజయరాయి సొసైటీ చైర్మన్ బొప్పన సుధా గారు, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలపాటి రాంప్రసాద్, పెదవేగి సొసైటీ చైర్మన్ తాత సత్యనారాయణ, మండల పార్టీల అధ్యక్షులు ఈడ్పుగంటి అనిల్, నంబూరు నాగరాజు , మరడాని రవి సహా పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు చేయూత

**సీఎం ఆలోచనలకు అనుగుణంగా ఎస్.హెచ్.జి మహిళల స్వయం ఉపాధికి ఎంపీ కేశినేని శివనాథ్ తోడ్పాటు: ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**

**హైదరాబాద్ ఎన్ఐఆర్డీలో నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ప్రత్యేక బస్సులో బయలుదేరిన 40 మంది ఎస్.హెచ్.జి మహిళలు**

జగ్గయ్యపేట, (చైతన్యరథం): ఇంటికో పారిశ్రామిక వేత్త వుండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాన్ని ముందు తీసుకువెళ్లందుకు ఎంపి కేశినేని శివనాథ్ కేశినేని ఫౌండేషన్ ద్వారా తన సొంత నిధులతో ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయటంతో పాటు మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు తోడ్పాటు అందిస్తున్నారని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతాయ్య) అన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ సారథ్యంలో కేశినేని ఫౌండేషన్ ఎన్.ఐ.ఆర్.డి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి ప్రధాన కార్యాలయంలో ఈ నెల 9 నుండి 13వ తేదీ వరకు ఐదు రోజుల పాటు హ్యాండ్‌మేడ్ పేపర్ ప్రొడక్ట్స్ తయారీ విధానంపై శిక్షణ పొందేందుకు ఎన్టీఆర్ జిల్లా రూరల్ నియోజకవర్గాలకు చెందిన 40 మంది ఎస్.హెచ్.జి మహిళలతో ఒక ప్రత్యేక బస్సు ఆదివారం జగ్గయ్యపేట పట్టణం మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి బయలుదేరింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతాయ్య) శిక్షణ పొందేందుకు వెళుతున్న మహిళలకు శుభాకాంక్షలు తెలపటంతో పాటు వారితో స్వయం మాట్లాడి వారి ఆసక్తి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతాయ్య) జెండా ఊపి బస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతాయ్య) మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఎంతో దోహదపడతాయని, హ్యాండ్ మేడ్ పేపర్ ప్రొడక్ట్స్ వంటి ఉపాధి అవకాశాలు గ్రామీణ మహిళలకు స్థిరమైన ఆదాయ మార్గంగా మారుతాయన్నారు. కేశినేని ఫౌండేషన్ సహకారంతో మహిళలకు శిక్షణ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తుండటం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఉపాధి కల్పనకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. గ్రామాలతో పాటు గ్రామాల్లోని మహిళల అభివృద్ధి కోసం ఎన్.ఐ.ఆర్.డి తో కేశినేని ఫౌండేషన్ ఎమ్.వో.యు చేసుకోవటం చాలా గొప్ప విషయమంటూ ప్రశంసించారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక సంఘాల మహిళలను స్వయం ఉపాధి మార్గం వైపు నడిపించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారని తెలిపారు.




అనంతరంఎన్.ఐ.ఆర్.డి రూరల్ కోఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ నేతృత్వంలో గత ఏడాది నుంచి ఎస్.హెచ్.జి మహిళలకు ఎన్.ఐ.ఆర్.డిలో స్వయం ఉపాధి కి సంబంధించి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇప్పిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 10 నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు జరగ్గా అందులో తొమ్మిది శిక్షణా కార్యక్రమాల్లో జగ్గయ్యపేట ఎస్.హెచ్.జి మహిళలు పాల్గొన్నారని, వారంతా ఇప్పుడు స్వయంగా ప్రొడక్ట్స్ తయారు చేసి ఎంటర్ ప్రెన్యూర్స్ రాణిస్తున్నారని తెలిపారు. వీరు తయారు చేసే ప్రోడక్ట్స్ కూడా మార్కెటింగ్ చేసేందుకు కూడా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతాయ్య) కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే తిరువూరు, నందిగామ, మైలవరం నియోజకవర్గాల్లోని ఎస్.హెచ్.జి మహిళలకు ఎన్.ఐ.ఆర్.డి నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు ఇప్పించటం జరిగిందని...ఎంపీ కేశినేని శివనాథ్ సారథ్యంలో ఇది నిరంతరం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి అర్బన్ కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహాచౌదరి, జగ్గయ్యపేట మండల డెవలప్మెంట్ అధికారి జి.నితిన్, టిడిపి టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధ, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మీ, సూర్యదేవర రామ్ ప్రసాద్, నెక్కరికంటి వెంకటి, టీడీపీ నాయకుడు ఎస్.కె.నజీమున్, మండల మహిళ సమైక్య అధ్యక్షురాలు నాయిని రజనీ, కృష్ణవేణి, వెలుగు ఎ.పి.ఎమ్ లు లక్ష్మణారావు, సంఘయ్య లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి, పార్టీ బలోపేతమే లక్ష్యం

**కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పిలుపు**



పార్వతీపురం, (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలోని గొయిపాక గ్రామం వద్ద ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ గుమ్మలక్ష్మీపురం మండల స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల కన్వీనర్ అడ్డాకుల నరేష్ అధ్యక్షత వహించగా, ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, పార్టీ బలోపేతం, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడం పార్టీ నాయకులు, కార్యకర్తల ముఖ్య బాధ్యత అని స్పష్టం చేశారు. మండల, గ్రామ స్థాయి నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజల నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రతి గ్రామంలో పార్టీ బలం పెంచేలా కార్యాచరణ రూపొందించుకోవాలని, 100 శాతం కూటమి అభ్యర్థుల విజయానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అన్నారు. పార్టీ అభివృద్ధి, గ్రామ స్థాయి ఎన్నికల వ్యూహాలపై ఎమ్మెల్యే గారు నాయకులకు, కార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ కద్రక కళావతి, నాయకులు పాడి సుదర్శన్ రావు, నిమ్మక సింహాచలం, వెంపటాపు భారతి, ఆరిక జానకి, నాగవేణి, ధర్మ, దాసు, బలరాం, శరత్, రమేష్, అనీష్ గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వగ్రామంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రత దృశ్యాలు



## త్వరితగతిన వాటర్ పైలైన్ పనులు

**శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి**

కావలి, (చైతన్యరథం): కావలి పట్టణ ప్రజలకు మరింత మెరుగైన తాగునీటి సౌకర్యం అందించాలనే లక్ష్యంతో.. వైకుంఠపురంలో కీలకమైన వాటర్ పైప్‌లైన్ పనులకు శ్రీకారం చుట్టారు.కావలి వైకుంఠపురంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద.. 31, 35, 36, 38 వార్డులకు సంబంధించిన వాటర్ పైప్‌లైన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు, వార్డు ఇంచార్జీలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించి.. పనులు వేగంగా పూర్తిచేసి ప్రజలకు త్వరితగతిన నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు.



# మూలపేట బాలికల హైస్కూల్‌కు కార్పొరేట్ హంగులు

## డీఎస్ఆర్ గ్రూప్ చేపట్టిన పనులను పరిశీలించిన మంత్రి నారాయణ, జూన్ లో ప్రారంభోత్సవానికి ముస్తాబు



నెల్లూరు, (చైతన్యరథం): నగరంలో ప్రభుత్వ విద్యా రంగం రూపురేఖలు మారుతున్నాయి. మూలాపేట ప్రాంత విద్యార్థినులకు అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పించాలనే లక్ష్యంతో డీఎస్సార్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో నిర్మితమవుతున్న బాలికల ఉన్నత పాఠశాల నూతన భవన పనులను రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ స్వయంగా పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణమంతా కలియతిరిగిన మంత్రి, పనుల వేగం క్వాలిటీ పట్ల తన పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా, అత్యంత ఆధునిక హంగులతో రూపుదిద్దుకుంటున్న ఈ భవనాన్ని రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి, అంటే జూన్ కల్లా పూర్తి స్థాయిలో సిద్ధం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. పేద విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు,చదువుతో పాటు ఆటాపాటలకు అనుకూలమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామన్నారు.గడువులోగా పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కృషితో పాటు ఇలా ఫౌండేషన్ వంటి సంస్థల సేవా దృక్పథం తోడవ్వడం వల్ల మూలపేట స్కూల్ జిల్లాలోనే ఒక మోడల్ స్కూల్‌గా నిలవబోతోందన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ తాళ్ళపాక అనూరాధ, స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు .

# ఆకతాయిల ఆటకట్టించండి

## పోలీసులకు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ పిలుపు



నెల్లూరు, (చైతన్యరథం): కోవూరులో ఇటీవల దుశ్చర్యలకు గురై చికిత్స పొందుతూ మృతి చెందిన మైనర్ బాలిక మృతదేహాన్ని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ సందర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. సంఘటనలు పునరావృత్తం కాకుండా పోలీసు పెట్రోలింగ్ పెంచి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ, యువకులు గంజాయికి బానిసలుగా మారి ఒళ్ళు తెలియకుండా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. సమాజంలో మన బిడ్డలు ఎలా మెలుగుతున్నారో తల్లిదండ్రులు గమనించాలని కోరారు. చెడు వ్యసనాలకు బానిసలైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మందలించాలని సూచించారు. చట్టం ఎవరిని వదిలిపెట్టదని మరొకరికి గుణపాఠం అయ్యేలా కఠినంగా శిక్షిస్తుందని స్పష్టం చేశారు. ఇటువంటి సంఘటనలు జరగటం దురదృష్టకరమని, బాధిత కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. ఆ కుటుంబం వారి బిడ్డను పోగొట్టుకుని క్షోభకు గురైందని వారికి మేమున్నామన్న భరోసా ఇవ్వాలి కానీ రాజకీయం చేయకూడదని హితవు పలికారు. దుష్ప్రచారం చేసిన కొందరిపై కేసు నమోదు చేశారని తెలిపారు. మాకు కూడా రక్తం మరిగిపోతుందని కానీ చట్టాన్నిగా అనుసరించి గౌరవించి ముందుకు సాగాలని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా పెట్రోలింగ్ పెంచి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. వారితోపాటు రియాజ్, సాబీర్ ఖాన్, ఇంతియాజ్, జుబేర్ పాల్గొన్నారు.



# నెల్లూరులో పార్కుల పండుగ

## మంత్రి డాక్టర్ నారాయణ ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు

నెల్లూరు, (చైతన్యరథం): సిటీ నియోజకవర్గంలో అభివృద్ధి జాతర కొనసాగుతోంది. ప్రజల ఆరోగ్యానికి, ఆహ్లాదానికి పెద్దపీట వేస్తూ మంత్రి నారాయణ,ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేపట్టిన 'పార్కుల పండుగ' సరికొత్త చరిత్రను లిఖిస్తోంది. యలమవారిదిన్నెలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు స్థానికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.. 60 లక్షల వ్యయంతో అన్ని రకాల హంగులతో, పచ్చదనంతో కళకళలాడుతున్న యలమవారిదిన్నె పార్కును మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తో కలిసి ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు అత్యాధునిక వాటర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేశారు. పార్కులోని ఓపెన్ జిమ్‌లో మంత్రి ఎమ్మెల్యే స్వయంగా కసరత్తులు చేసి, ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. చిన్నపిల్లలతో కలిసి ఆడుతూ, వారికి చాక్లెట్లు పంపిణీ చేస్తూ మంత్రి నారాయణ సరదాగా గడిపారు. అభివృద్ధి ప్రదాతలకు స్థానిక ప్రజలు బాణసంచా, డప్పు వాయిద్యాలతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014లోనే నెల్లూరు అభివృద్ధికి పునాదులు వేశాం అని.. గత పాలకులు రాష్ట్రాన్ని పది లక్షల కోట్ల అప్పుల్లో ముంచి, అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపార అనుభవంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నాం అని. గత ప్రభుత్వం నిలిపివేసిన ప్రతి పనిని మళ్ళీ పూర్తి చేస్తున్నాం అని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అభివృద్ధి కాంక్ష అభినందనీయం అని.. కార్పొరేషన్ పరిధిలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి, నెల్లూరును ఒక అత్యుత్తమ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నెల్లూరు ఈ స్థాయిలో అభివృద్ధి చెందిందంటే అది కేవలం మంత్రి నారాయణ వల్లే సాధ్యమైందన్నారు. ఆయన ఒక నిత్య కృషీవలుడన్నారు. పేదల కష్టాలు స్వయంగా చూసిన వ్యక్తి కాబట్టే ప్రజల అవసరాలు ఆయనకు తెలుసని, రాజధాని నిర్మాణ బాధ్యతను సీఎం మంత్రి నారాయణకే అప్పగించారంటే ఆయన నిబద్ధత ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చున్నారు.. అటువంటి నాయకుడు నెల్లూరు ఎమ్మెల్యేగా ఉండటం సింహపురి వాసుల అదృష్టం అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, కమిషనర్ నందన్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనూరాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు,13వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జి ఊటుకూరు చంద్ర,?ప్రెసిడెంట్ కాయల తిరుపతి, జనరల్ సెక్రెటరీ కృష్ణ, స్థానిక జనసేన టీడీపీ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు చొరవతోనే అభివృద్ధి

ఉదయగిరి, (చైతన్యరథం): కొండాపురం మండలం గరిమెన పెంట పంచాయతీ పరిధిలోని గజ్జలవారిపల్లె గ్రామానికి రూ. 86 లక్షల వ్యయంతో 1.5 కి మీ తారు రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలియజేశారు.

ఈ రోడ్డు నిర్మాణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో, పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టబడనున్నట్లు ఆయన వివరించారు. ఈ అభివృద్ధి కార్యక్రమం వల్ల గజ్జ వారిపల్లె గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభమవడంతో పాటు, గ్రామాభివృద్ధికి నూతన దిశ ఏర్పడనుందని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గం వ్యాప్తంగా రూ.52 కోట్ల వ్యయంతో 768 కనెక్టివిటీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ విస్తృత స్థాయి రోడ్డు మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన అనుసంధానం ఏర్పడుతుందని, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాల్లో ప్రజలకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల నేపథ్యంలో, ఉదయగిరి నియోజకవర్గ కూటమి నాయకులు, ప్రజల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.




# ఆయుష్ హోమియోపతి ఆసుపత్రి నిర్మాణం వేగవంతం

## డాక్టర్ గణేష్ కుమార్

నెల్లూరు, (చైతన్యరథం): రాష్ట్ర మంత్రివర్యులు పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు సిటీ 47వ డివిజన్, కామాటి వీధిలో నిర్మాణంలో ఉన్న ఆయుష్ హోమియోపతి ఆసుపత్రి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఆసుపత్రి భవనానికి సంబంధించిన పునాది పనులు కీలక దశను పూర్తిచేశాయి. టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ధర్మవరం సుబ్బారావు, 47వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో, చిరంజీవి పర్యవేక్షణలో, ఫుటింగ్ కాంక్రీట్ పనులు స్వయంగా డాక్టర్ గణేష్ కుమార్, పొలిటికల్ టీంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కలవకుంట భాస్కర్, స్థానిక డివిజన్ ఇంచార్జ్ కంది కృష్ణ, టీఎన్టీయూసీ నగర ఉపాధ్యక్షులు సురేందర్ సింగ్ తో కలిసి ఫూటింగ్ కాంక్రీట్ పనులు ప్రారంభించారు. టిడిపి సీనియర్ నాయకులు రవి సింగ్, పొలిటికల్ టీం తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు ఆధునిక ఆయుష్, హోమియోపతి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ ఆసుపత్రిని నిర్మిస్తున్నామని డాక్టర్ గణేష్, టీడీపీ నాయకులు పేర్కొన్నారు.



# అర్హులందరికీ ఇళ్ల పట్టాలిస్తాం

## గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతోనే ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు, (చైతన్యరథం): అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా ఇళ్ల పట్టాలు అందజేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం బుక్కచర్ల గ్రామానికి చెందిన వారికి ఆమె అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఇళ్ల పట్టాలు అందజేశారు. మొత్తం 8మంది నిరుపేదలకి ఒక్కొక్కరికి 2సెంట్లు ప్రకారం ఇంటి స్థలాలు కేటాయించి పట్టాలు పంపిణీ చేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు వలనే ఇళ్ల పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణం ఆలస్యమవుతోందని అన్నారు. ఇప్పటికే గ్రామాల వారిగా ఇళ్ల పట్టాలు అందజేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. కేవలం అర్హత ఉంటే చాలని, పార్టీలు ఈ ప్రభుత్వం చూడదని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.



హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్డీలో శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేందుకు విజయవాడ నుండి బయలు దేరుతున్న స్వయం సహాయక సంఘాల సభ్యులు

# కడపలో ఘనంగా మృత్యుంజయ హెూమం

## టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి రెడ్డి నిర్వహణ



కడప, (చైతన్యరథం): శ్రీరామ శోభాయాత్రలో జరిగిన విషాదం పునరావృతం కాకూడదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆధ్వర్యంలో మృత్యుంజయ యజ్ఞం చేపట్టారు. కడప నగరంలోని హౌసింగ్ బోర్డ్ రామాలయంలో మృత్యుంజయ యజ్ఞం జరిగింది. గత జనవరి నెలలో జరిగిన శ్రీరామ శోభాయాత్రలో దురదృష్టవశాత్తు ఒక వ్యక్తి మరణించిన సంగతి తెలిసిందే. అటువంటి బాధాకరమైన అవాంఛనీయ సంఘటనలు భవిష్యత్తులో మరెప్పుడూ జరగకూడదని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, క్షేమంగా ఉండాలని సంకల్పిస్తూ వారు ఈ యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ శోభాయాత్రలో జరిగిన సంఘటన మమ్మల్ని ఎంతో కలిచివేసిందన్నారు. ఆ కుటుంబానికి కలిగిన లోటు ఎవరూ పూడ్చలేనిదన్నారు. భవిష్యత్తులో ఆధ్యాత్మిక ఉత్సవాల సమయంలో ఎటువంటి విఘాతాలు కలగకూడదని, ప్రజలందరికీ భగవంతుని రక్షణ ఉండాలని ఈ మృత్యుంజయ యజ్ఞాన్ని జరిపించామని వెల్లడించారు. లోక కళ్యాణార్థం నిర్వహించిన ఈ హోమం ద్వారా ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు స్థానిక భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



తూర్పు గోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారానికి అనుచరులు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులతో ర్యాలీగా తరలి వెళు తున్న బొడ్డు వెంకటన రమణ చౌదరి

# పేదల బాగోగులే సీఎం చంద్రబాబుకు ముఖ్యం

## సీఎం ఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ప్రజలకు స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆపన్నహస్తం అందించారు. నియోజకవర్గవ్యాప్తంగా అర్హత ఉన్న 19మంది లబ్ధిదారులను మడకశిరలోని క్యాంపు కార్యాలయానికి పిలిపించి, వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. 19మందికి రూ. 19,50,801విలువ చేసే చెక్కులను అందించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల కోసం అనునిత్యం పరితపిస్తున్నారు. ప్రతి పేదవారి ఆయుష్షు పెరగాలని, ఎవరికి ఏ ఆరోగ్య సమస్యలున్నా. ఆర్థిక సమస్యలున్నా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధి పొందాలని చంద్రబాబుగారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున అమలవుతున్న కీలకమైన పథకంలో సీఎంఆర్ఎఫ్ పథకం అగ్రస్థానంలో నిలబడుతుంది. మడకశిర నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతిఒక్కరు సీఎంఆర్ఎఫ్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి. మడకశిరలోని క్యాంపు కార్యాలయంలో మన సిబ్బంది నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. ఎక్కడా అవినీతికి తావులేకుండా సీఎంఆర్ఎఫ్ పథకం అమలు చేయబడుతుందని, సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే ఎంఎస్‌రాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# అభివృద్ధిని చూసి టీడీపీ లో 300 కుటుంబాల చేరిక

## కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి సవిత



పెనుకొండ, (చైతన్యరథం): శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం చెందిన సీపీఐ సీనియర్ నాయకులు కొండంపల్లి శ్రీరాములు, ఏఐటీయూసీ నాయకులు క్రిష్టప్ప, వెంకటరాముడు, నరసింహమూర్తి, వెంకటేష్, జాఫర్, అల్లా బకాష్, వెంకటలక్ష్మమ్మలతో పాటు మరో 300 కుటుంబాలు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి చేరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత పార్టీలోకి చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 18 నెలల్లోనే రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ప్రతి వర్గాన్ని ఆదుకునే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గంలో మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి పరుగులు పెడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మంత్రి సవితమ్మ సారథ్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా అనుకూల పాలనకు నిదర్శనంగానే వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ టీడీపీ నాయకులు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

చైతన్యరథం

# 114 రఫేల్ జెట్స్ కొనుగోలుకు ప్రతిపాదనలు

**- త్వరలో భారత్ గ్రీన్ సిగ్నల్**

ఫ్రాన్స్ నుంచి భారత్ 114 రఫేల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. రక్షణ శాఖ మంత్రి సారథ్యంలోని డిఫెన్స్ అక్విసిషన్ కౌన్సిల్ త్వరలో ఈ ప్రతిపాదనపై ఆమోద ముద్ర వేసే అవకాశం ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడు తున్నాయి. ఈ నెలలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమాన్యుయెల్ మాక్రాన్ భారత్‌లో పర్యటించనున్నారు. ఈ టూర్‌కు మునుపే రఫేల్ కొనుగోలు ప్రతిపాదనకు డీఏసీ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. మరికొన్ని రోజుల్లో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సారథ్యంలో జరగనున్న డీఏసీ సమావేశంలో గ్రీన్ సిగ్నల్ పడొచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. గత నెలలోనే రక్షణ శాఖ సెక్రటరీ సారథ్యంలోని డిఫెన్స్ ప్రొక్యూర్మెంట్ బోర్డు ఈ డీల్‌ను క్లియర్



చేసిందట. ఈ డీల్ విలువ సుమారు రూ.3.25 లక్షల కోట్లు ఉండొచ్చని సమాచారం. యుద్ధ విమానాల కొరత నెలకొన్న నేపథ్యంలో ఈ డీల్ భారత వాయు సేనకు కీలకం కానుంది. ఇందులో భాగంగా 18 విమానాలను తక్షణ వినియోగానికి అనువైన స్థితిలో భారత్ దిగుమతి చేసుకుంటుంది. మిగిలిన 80 శాతం విమానాలను భారత్‌లోనే తయారు చేయనున్నారు. మేక్ ఇన్ ఇండియా కార్యాచరణలో భాగంగా ఈ విమానాల్లో సుమారు 60 శాతం స్వదేశీ విడిభాగాలను వినియోగిం చనున్నారు. మొత్తం విమానాల్లో 88 సింగిల్ సీట్, 26 ట్విన్ సీట్ వేరియంట్లు ఉండనున్నాయి. ఈ దిశగా రఫేల్ జెట్ తయారీదారు దసో ఏవియేషన్ భారతీయ ప్రైవేటు సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోనుంది. 'డీఏసీ ఆమోదం లభించాక ఒప్పందానికి సంబంధించి సాంకేతికత, వాణిజ్య పరమై చర్చలు మొదలవుతాయి' అని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాబోయే నెలల్లో డీల్ తుది రూపు సంతరించుకుంటుందని తెలిపాయి. నిపుణులు చెప్పే దాని ప్రకారం, భారత వాయుసేనకు మొత్తం 42 యుద్ధ విమానాల స్క్వాడ్రన్స్ అవసరం. కానీ, ప్రస్తుతం 29 ఫైటర్ స్క్వాడ్రన్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అటు పశ్చిమ సరిహద్దు, ఇటు ఉత్తర సరిహద్దు నుంచి సవాళ్లు పెరుగుతున్న నేపథ్యంలో త్వరితగతిన ఫైటర్ జెట్స్‌ను సమకూర్చాలని వాయు సేన కేంద్రాన్ని కోరుతోంది. డీల్ కుదిరితే యుద్ధ విమానాల కొరత తీరనుంది.

# మార్చి 31 కల్లా నక్సలిజానికి చెల్లుచీటీ

**- కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా**

రాయ్‌పూర్: వామపక్ష తీవ్రవాదంపై పోరాటంలో కేంద్రం చేపట్టిన వ్యూహం సత్ఫలితాలను ఇస్తోందని, ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుదముట్టిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా (సూఎత్ రాష్ట్రుష్ట్ర) తెలిపారు. మరి కొద్ది వారాల్లో కేంద్రం ప్రకటించిన గడువు ముగుస్తుండటంతో రాయ్‌పూర్‌లో అమిత్‌షా ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించారు. అనంతరం ఆ వివరాలను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన తెలియజేశారు. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, అధికారులతో రాయ్‌పూర్‌లో అదివారం సమీక్ష జరిపినట్టు అమిత్‌షా తెలిపారు. సెక్యూరిటీ టీమ్‌లను ఏకం చేయడం, మౌలిక వసతుల



విస్తరణ, మావోయిస్టుల ఆర్థిక నెట్‌వర్క్‌ను దెబ్బ తీయడం, లొంగుబాటు పాలసీలు వంటివి నక్సలిజంపై పోరాటంలో సత్ఫలితాలను ఇచ్చినట్టు చెప్పారు. మార్చి 31వ తేదీలోగా దేశంలో నక్సలిజాన్ని సంపూర్ణంగా నిర్మూలిస్తామని వివరించారు. రాయ్‌పూర్ అటల్ నగర్‌లోని ఒక హోటల్‌లో జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్‌శర్మ, కేంద్ర హోం కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, హోం వ్యవహారాల శాఖ స్పెషల్ సెక్రటరీ (అంతర్గత భద్రత) తదితరులు పాల్గొన్నారు. సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, ఐటీబీపీ, ఎన్‌ఐఏ డైరెక్టర్ జనరల్స్, ఛత్తీస్‌గడ్, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**2024 నుంచి..**

ఛత్తీస్‌గఢ్‌లో 2024 నుంచి సెక్యూరిటీ బలగాలు పైచేయి సాధించాయి. 500 మందికి పైగా నక్సలైట్లు ఎన్‌కౌంటర్లలో హతమయ్యారు. వీరిలో సీపీఐ (మావోయిస్టు) సీనియర్ నేత, ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు (బసవరాజు) సహా పలువురు కీలక నేతలున్నారు. ఇదే సమయంలో సుమారు 1,900 మంది నక్సల్స్‌ను అరెస్టు చేయగా 2,500 మంది లొంగిపోయారు.




# 1.25 కోట్ల హిందువులకు అండగా నిలబడతాం..

**- బంగ్లాదేశ్‌కు ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ హెచ్చరిక**

ముంబై: బంగ్లాదేశ్‌లో హిందువులు ఎదుర్కొంటున్న పరిస్థితిపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ గట్టి సంకేతాలు ఇచ్చారు. అక్కడి హిందువులంతా ఏకం కావాలని, తమ హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. 'సంఘ్ ప్రయాణం.. కొత్త దిగంతాలు' అనే అంశంపై ముంబైలో ఆదివారం నాడు చేపట్టిన రెండ్రోజుల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా ఆ దేశాన్ని విడిచిపెట్టడంతో అక్కడి హిందువులపై జరుగుతున్న అమానుష దాడులు, హత్యాకాండలపై ఆయన మాట్లాడారు. బంగ్లాదేశ్‌లో హిందువులు గణనీయంగా ఉన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, అక్కడ ఉంటున్న 1.25 కోట్ల మంది హిందువులు సమష్టి బలంతో రాజకీయ వ్యవస్థను సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని, వ్యక్తిగత భద్రత, సంక్షేమానికి ఢోకా లేకుండా చూసుకోవాలని సూచించారు. 'ఇప్పటికి కూడా 1.25 కోట్ల హిందువులు అక్కడున్నారు. వాళ్లు తమ భద్రత, ప్రయోజనా లను కాపాడుకుకోవాలంటే ఐక్యంగా ఉండాలి. ఈసారి ఎట్టి పరిస్థితిల్లోనూ పారిపోయేది లేదని, బలంగా నిలబడి పోరాడతామని నిశ్చయించుకోవడం మంచిపరిణామం. ఇప్పుడు పోరాడదలిస్తే సమష్టి పోరాటం అనివార్యం. వాళ్లు ఎంత తర్వగా ఏకమైతే అంత మంచిది' అని మోహన్ భాగవత్ సూచించారు. 'హిందువులు ప్రస్తుతం తమకున్న బలంతో తమ పరిస్థితులను మెరుగుపరుచు కోవచ్చు. ఇది సాధించే విషయంలో ఇక్కడుంటున్న మనం, ప్రపంచదేశాల్లో ఉంటున్న హిందువులు తమకున్న పరిధిలకు లోబడి వారికి చేయాల్సిందంతా చేయాలి. ఇందుకు నేను గ్యారెంటీ ఇస్తున్నాను' అని మోహన్ భాగవత్ స్పష్టం చేశారు.

# సూరజ్‌కుండ్ మేళాలో ఘోర ప్రమాదం

**- హై స్పీడ్ రైడ్‌లో సాంకేతిక లోపం**
**- గాల్లో వేలాడిన ప్రాణాలు**

హర్యానాలోని ఫరీదాబాద్‌లో రంగు రంగుల వెలుగులు, దేశ విదేశీ సంస్కృతుల కలయికతో సందడిగా సాగుతున్న 'సూరజ్‌కుండ్ అంతర్జాతీయ హస్తకళల మేళా'లో శనివారం అపశృతి చోటు చేసుకుంది. మేళాలో ఉన్న 'సునామీ' అనే హై–స్పీడ్–రైడ్‌లో ఒక్కసారిగా సాంకేతిక లోపం తలెత్తడంతో రైడ్ గాల్లోనే తిరుగుతూ నియంత్రణ కోల్పోయి కుప్పకూలింది. మేళాలోని అమ్యూజ్‌మెంట్ పార్క్ విభాగంలో వేగంగా తిరిగే 'సునామీ' రైడ్‌కు పర్యాటకులు క్యూ కట్టారు. రైడ్ మొదలై గాల్లో వేగంగా తిరుగుతోంది. అందరూ కేరింతలు కొడుతున్న సమయంలో రైడ్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దాంతో అది నియంత్రణ కోల్పోయి వేగంగా తిరుగుతూ ఊగిపోయింది. రైడ్ గాల్లో ఉండగా అందు లో ఉన్నవాళ్లు భయంతో రక్షించమంటూ హాహా కారాలు చేశారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆ సమయంలో రైడ్‌లో 15 మంది ఉన్నారు. ప్రమాదాన్ని గమనించిన ఆపరేటర్లు పవర్ నిలిపివేసి రైడ్‌ను ఆపే ప్రయత్నం చేశారు. అప్పటికే రైడ్ ఓ వైపు కూలిపోయింది. ఈ సంఘటన జరిగినప్పుడు విధుల్లో ఉన్న ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్ మరణించగా, మరో 13 మంది గాయపడ్డారు. జిల్లా మెజిస్ట్రేట్ ఆయుష్ సిన్హా, పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించి.. గాయపడిన వారందరినీ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవడానికి దర్యాప్తు ప్రారంభించారు. రైడ్‌కు సంబంధించిన భద్రతా చర్యలు, అనుమతులను అధికారులు తనిఖీ చేశారు. మృతిచెందిన ఇన్‌స్పెక్టర్ కుటుం బానికి హర్యానా సీఎం నయాబ్ సైనీ సంతాపం తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. కాగా కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.







# కుప్పకూలిన ప్రైవేట్ చార్టర్డ్ విమానం

**పైలట్, కెప్టెన్‌కు గాయాలు**

బెంగళూరు: రెడ్‌బర్డ్ ఏవియేషన్ ప్రైవేటు శిక్షణా విమానం ఆదివారం నాడు కర్ణాటకలోని విజయపుర జిల్లాలో కుప్పకూలింది. కలబురగి నుంచి బెలగావి వెళ్తుండగా ఇంజన్ విఫలం కావడంతో బబలేశ్వర్ తాలూకా మంగళూరు పంటపొలాల్లో కూలిపోయింది. ఆ సమయంలో విమానంలో కెప్టెన్, ట్రైనీ పైలట్ మాత్రమే ఉన్నారు. విమానం గాల్లో ఉండగానే ఇంజన్‌లో లోపం తలెత్తడంతో దాన్ని సరిచేందుకు కెప్టెన్, ట్రైనీ పైలట్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. పొలాల్లో అత్యవసర ల్యాండింగ్ జరిగే సమయంలో విమానం బలంగా నేలకు తాకడం, వారిరువురూ బయటకు విసిరివేయబడటంతో గాయపడ్డా రు. పెద్దఎత్తున దుమ్ము, శకలాలు ఎగసిపడటంతో స్థానికులు హుటాహుటి న అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన పైలట్, కెప్టెన్‌ను 108 అంబులెన్స్‌లో సమీప ఆసుపత్రికి తరలించారు. విజయ్‌పుర ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్‌లో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రాణాపాయం తప్పినట్టు తెలుస్తోంది.

చైతన్యరథం

# ఉగ్రవాదంపై రాజీ లేదు: మోదీ



ఉగ్రవాదంపై భారత్ రాజీపడదని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. మలేషియా పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భం గా రక్షణ, జాతీయ భద్రత, సెమీ కండక్టర్లు, వాణిజ్యం సహా పలు అంశాలపై చర్చలు జరిపారు. సమావేశం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ మలేషియాతో భారత్కు ప్రత్యేకమైన అను బంధం ఉందన్నారు. ఇరు దేశాలు విభిన్న రంగాల్లో సంబంధా లను మరింత శక్తిమంతం చేసుకునేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. "ఉగ్రవాదంపై మా సందేశం స్పష్టంగా ఉంది.

ఈ విషయంలో ద్వంద్వ వైఖరి, రాజీ వైఖరికి చోటు లేదు. భారత్-మలేషియా సముద్ర సరిహద్దులు పంచుకుంటున్నాయి. ఇరు దేశాల ప్రజల మధ్య లోతైన ఆత్మీయ బంధం ఉంది. ఇండో పసిఫిక్ ప్రాంతం ప్రపంచానికి వృద్ధి యంత్రంగా మారింది" అని పేర్కొన్నారు. భారత్-మలేషియా మధ్య ఆరు కీలక ఒప్పందాలు జరిగాయి. అంతకు ముందు కౌలాలంపూర్ విమానాశ్రయంలో ప్రధాని మోదీకి ఘన స్వాగతం లభించింది.

# కస్టడీలో హిందూ నాయకుడి మృతి



## బంగ్లాదేశ్‌లో దారుణం..

బంగ్లాదేశ్‌లో మైనార్టీలకు రక్షణ లేకుండాపోతోంది. అక్కడ నివసించే మైనార్టీ వర్గం హిందువులు ఇబ్బంది కర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. అనేక మంది హిందువులు హత్యకు గుర య్యారు. ఈ క్రమంలో అక్కడి దారుణ పరిస్థితులకు సంబంధించి మరో ఉదాహరణ వెలుగులోకి వచ్చింది. అవామీ లీగ్‌కు చెందిన మాజీ నాయకుడు కస్టడీలో మరణించాడు. విద్యావేత్త, పార్లమెం టేరియన్, మాజీ మంత్రి అయిన రమేషన్ చంద్రసేన్ (86) గత 18 నెలలుగా జైల్లోనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఆరోగ్యం బాగా క్షీణించింది. ఇదే సమయంలో తన ఆరోగ్యం బాగాలేదని, బలహీనంగా మారుతున్నానని బెయిల్ మంజూరు చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. కానీ, కోర్టులు మాత్రం చంద్రసేన్‌కు బెయిల్ ఇవ్వలేదు. చంద్రసేన్ దాదాపు 18 నెలలుగా జైల్లో ఉన్నప్పటికీ.. అక్కడి ప్రజలకు ఆయనపై అభిమానం తగ్గలేదు. ఆయనకు మద్దతుగా పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

చంద్రసేన్ ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు సైతం చేశారు. చంద్రసేన్ బంగ్లాదేశ్‌లో విద్యారంగం, రాజకీయాల్లో కొన్ని దశా బ్దాలుగా సేవలు అందించారు. 18 నెలల కిందట ఓ అల్లరిమూక ఆయనపై దాడి చేసింది. ఆ సమయంలో పోలీసులు దాడి చేసిన వారిని కాకుండా చంద్రసేన్‌నే అదుపులోకి తీసుకున్నారని కుటుం బసభ్యులు తెలిపారు. అరెస్ట్‌కు గల కారణాలూ సరిగ్గా వెల్లడించ లేదని పేర్కొన్నారు. ఇక నాటి నుంచి ఆయన జైల్లోనే ఉన్నారు. ఒక కేసు తర్వాత మరో కేసును చంద్రసేన్‌పై బనాయిస్తూనే వచ్చా రని కుటుంబసభ్యులు ఆరోపించారు. ఏ కేసులో అయినా బెయి ల్‌పై బయటకు వస్తారనుకుంటే వెంటనే మరో కేసును మోపు తున్నారన్నారంటూ ఆవేదన చెందారు. ఇటీవల సేన్ ఆరోగ్య స్థితి బాగా క్షీణించడంతో చికిత్స తప్పని సరైంది. శనివారం రాత్రి చంద్రసేన్ పరిస్థితి విషమించడంతో కస్టడీలోనే ప్రాణాలు విడిచా రు. అనారోగ్య కారణాలతో ఆయన మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఏడాది జనవరి 11న అవామీ లీగ్ కు చెందిన మరో హిందూ నేత ప్రళయ్ చాకీ కూడా పోలీసుల కస్టడీలోనే మరణించారు. ఇటువంటి దారుణాలు బంగ్లాదేశ్‌లో నిత్య కృత్యం గా మారాయని స్థానిక మానవ హక్కుల సంఘాలు చెబుతున్నాయి. 2025లోనే బంగ్లాదేశ్‌లో కనీసం 107 మంది ఖైదీలు కస్టడీలో మరణించారని, వీరిలో ఎక్కువ మంది అవామీ లీగ్ నాయకులు, కార్మికులేనని మానవ హక్కుల సంఘాలు తెలిపాయి.

# భారత వ్యాక్సిన్లు లేక పాక్ విలవిల



అసలే ఆర్థిక కష్టాల్లో ఉన్న పాక్‌కు భారత్ నుంచి అందుబాటు ధరల్లో టీకాలు నిలిచిపోవడంతో ఇక్కట్లు పెరిగాయి. 2031 నాటికల్లా స్థానికంగా టీకాల ఉత్పత్తిని పెంచకపోతే చిక్కుల్లో పడాల్సి వస్తుందని పాక్ ఆరోగ్య శాఖా మంత్రి ముస్తాఫా కమాల్ తాజాగా హెచ్చరించారు. పాక్ ప్రస్తుతం ఏటా సగటున 400 మిలియన్ డాలర్లు విలువైన టీకాలను గావీ అనే అంతర్జాతీయ కూటమి సహకారంతో దిగుమతి చేసుకుంటోంది. ఈ ఖర్చులో 49 శాతం అంతర్జాతీయ సంస్థలు భరిస్తుండగా మిగిలిన డబ్బును పాక్ ప్రభుత్వం చెల్లిస్తోంది. పేదదేశాల్లో పిల్లలకు టీకాలు అందు బాటులో ఉండేందుకు గ్లోబల్ అలయెన్స్ ఫర్ వ్యాక్సిన్ అండ్ ఇమ్యునైజేషన్ కృషి చేస్తోంది. వివిధ దేశాల నుంచి తక్కువ ధరకు టీకాలను సేకరించి పేద దేశాలకు సరఫరా చేస్తుంటుంది. గావీకి పంపించే టీకాల్లో అధిక శాతం భారతీయ సంస్థల్లో తయారవు తుంటాయి. భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు ఎన్ని ఉన్నప్పటికీ గావీ ద్వారా టీకాల సరఫరా చాలాకాలం పాటు కొనసాగింది. అయితే గతేడాది ఇరుదేశాల ఉద్రిక్తతల పతాకస్థాయికి చేరుకు న్నాక భారత్ నుంచి టీకాల సరఫరా నిలిచిపోయింది. ప్రస్తుతం పాక్ ప్రభుత్వం తమ దేశ ప్రజలకు 13 రకాల టీకాలను ఉచితం గా అందిస్తోంది. ఇవన్నీ విదేశాల నుంచి దిగుమతి అవుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే 2031 కల్లా టీకా దిగుమతుల ఖర్చు 1.2 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని పాక్ మంత్రి హెచ్చరిం చారు. స్థానికంగా ఉత్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

# రష్యాలో భారతీయులపై కత్తితో దాడి



రష్యా బాష్కోర్లోస్టాన్ రిపబ్లిక్‌లోని ఓ యూనివర్సిటీ విద్యార్థుల హాస్టల్లో భారతీయులపై కత్తితో దాడి చేసిన వ్యక్తి నియో-నాజీ సంస్థ భావజాలానికి ప్రభావితమైనట్లు తేలింది. అతడు వయసు కేవలం 15 ఏళ్లు మాత్రమే కావడం గమనార్హం. ఈ దాడిలో నలుగురు భారతీయులు సహా మొత్తం ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. నిందితుడు నిషేధిత వైట్ పవర్ లేదా నేషనల్ సోషలిజం సంస్థకు చెందినవాడిగా ఓ టెలిగ్రామ్ ఛానల్ పేర్కొంది. దీనిని రష్యా సుప్రీంకోర్టు 2012లోనే ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. దాడి సమయంలో నిందితుడు కొన్ని నినాదాలు చేశాడు. బాధితుల రక్తంతో అతడు డార్మెటరీ గోడలపై నాజీ గుర్తును చిత్రీకరించినట్లు రెన్ టీవీ వెల్లడించింది. దాడి జరిగిన ప్రదేశం మొత్తం రక్తపు మడుగుగా మారింది. నిందితుడిని అదుపులోకి తీసుకునే క్రమంలో ఇద్దరు పోలీసు అధికారులు కూడా గాయపడినట్లు మేజర్ జనరల్ ఇరిన వోల్క్ వెల్లడించారు.

### ఒబామాను పరిహసించేలా వీడియో..

# నేను క్షమాపణ చెప్పను: ట్రంప్



వాషింగ్టన్: అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, ఆయన భార్యను పరిహసించేలా ఉన్న వీడియోను తొలగించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఈ వీడియోను ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో పోస్టు చేశారు. దీనిపై భారీ ఎత్తున విమర్శలు చెలరేగాయి. 2020 అధ్యక్ష ఎన్నికల సమయంలో కీలక రాష్ట్రాల్లో ఓటింగ్ యంత్రాలను ఉద్దేశపూర్వకంగా టాంపరింగ్ చేశారని ఉందని.. అందుకే ఆ వీడియోను పోస్టు చేశానని చెప్పారు. తాను ఏ తప్పూ చేయలేదని, క్షమాపణ చెప్పబోనని ఆయన స్పష్టంచేశారు. "2020 అధ్యక్ష ఎన్నికల సమయంలో ఓటింగ్ యంత్రాలను ట్యాంపరింగ్ చేశారని ఉన్న ఆ వీడియో. నాకు నచ్చింది. అందుకే దాన్ని నేను వెంటనే పంపించాను. చివరి వరకు చూడలేదు. విషయం తెలిసిన తర్వాత దాన్ని తొలగించాం" అని ట్రంప్ పేర్కొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్..

### భొలారీ ఎయిర్ బేస్‌లో హ్యాంగర్ల తొలగింపు



ఆపరేషన్ సిందూర్ వేళ తమకు ఏమీ కాలేదని పాక్ చెబుతున్నా.. ఉపగ్రహ చిత్రాల్లో మాత్రం పరిస్థితిని దాచలేకపో తోంది. భారత్ దాడిలో దెబ్బతిన్న భొలారిలోని పాక్ వాయుసేన స్థావరంలోని హ్యాంగర్‌కు తాజాగా మరమ్మతులు చేస్తోంది. మే 10వ తేదీన భారత్ దీనిపై దాడి చేసింది. ఇక్కడ పాక్కు చెందిన ఎయిరబర్న్ ఎర్లీ వార్నింగ్ అండ్ కుంట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్ సాబ్-2000 విమానం ధ్వంసమైనట్లు భారత్ అంచనా వేసింది. ఈ ఏడాది జనవరి 28న వాంటోర్ సంస్థకు చెందిన ఉపగ్రహాలు ఇక్కడ చిత్రాలను తీశాయి. ఆ సమయంలో ఎయిర్ బేస్లో దెబ్బతి న్న హ్యాంగర్‌కు పాక్ దళాలు మరమ్మతులు చేస్తున్నట్లు తేలింది. అప్పటికే దెబ్బతిన్న ఆకుపచ్చటి పైకప్పును తొలగించినట్లు కనిపించింది. మే 10వ తేదీన పాక్ డ్రోన్ దాడులకు జవాబుగా వాయుసేన బోలారీ బేస్ను టార్గెట్ చేసుకొంది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 లోపు దీనిలో హ్యాంగర్‌ను ధ్వంసం చేసిం ది. అయితే ఈ దాడికి వాయు సేన ఏ ఆయుధం వాడిందో మాత్రం వెల్లడించలేదు. ఇప్పటికే -ఆపరేషన్ సిందూర్‌లో భారత్ దాడి చేసి ధ్వంసం చేసిన మిలిటరీ బేస్లలో మరమ్మతులు జరుగు తున్నట్లు కథనాలు వెలువడ్డాయి.

# నేపాల్‌పై ఇంగ్లాండ్ ఉత్కంఠ విజయం






టీ20 ప్రపంచకప్-2026లో భాగంగా ఆదివారం ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పసికూన నేపాల్ సంచలన విజయాన్ని తృటిలో చేజార్చుకుంది. ఆదివారం జరిగిన ఉత్కంఠ భరిత గ్రూప్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ చేతిలో 4 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. 185 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నేపాల్ చివరి వరకు పోరాడింది. మొత్తంగా 20 ఓవర్లలో 180/6 పరుగులు చేసి.. విజయానికి 4 పరుగుల ముందే ఆగిపోయింది. నేపాల్ బ్యాటర్లలో దీపేంద్ర సింగ్ (44), రోహిత్ (39), లోకేశ్ బామ్ (39వి), కుశాల్ (29) రాణించారు. ఆరిఫ్(10), ఆసిఫ్(7) గుల్సాన్ 1, కరణ్ కేసీ(1వి) పరుగులు చేశారు. నేపాల్ ఇన్నింగ్స్‌లో మూడో వికెట్‌కు దీపేంద్రసింగ్, రోహిత్ కలిసి 82 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఒకానొక దశలో నేపాల్ సంచలన విజయం నమోదు చేస్తుందని అందరూ భావించారు. అయితే చివరి బంతికి ఆరు పరుగులు చేయాల్సిన పరిస్థితిలో నేపాల్ బ్యాటర్ ఒక పరుగే చేయడంతో ఓటమి తప్పలేదు. ఇంగ్లాండ్ బౌలర్లలో లియామ్ రెండు వికెట్లు సాధించాడు. అలానే జోఫ్రా, విల్ జాక్స్, సామ్ కరన్, ల్యూక్ ఒక్కో వికెట్ తీశారు. అంతకుముందు టాస్ గెలిచిన ఇంగ్లాండ్ బ్యాటింగ్‌కు దిగి... నిర్ణీత 20 ఓవర్లకు గాను 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. జాకబ్ (55), బ్రూక్ (53) హాఫ్ సెంచరీలతో రాణించారు. విల్ జాక్స్ (39వి), బట్లర్ (29) కూడా భారీ స్కోర్ చేయడంలో సాయపడ్డారు. మిగిలిన బ్యాటర్ల ఫిలిప్ సాల్ట్ (1), బాంటన్ (2), సామ్ కరన్ (2) స్వల్ప పరుగులకే పెవిలియన్ చేరారు. నేపాల్ బౌలర్లలో దీపేంద్ర సింగ్, నందన్ యాదవ్ రెండేసి వికెట్లు సాధించారు. షేర్ మల్ల, సందీప్ చెరో వికెట్ తీశారు. విల్ జాక్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

## సరికొత్త పోటీలకు శ్రీకారం..

# భారత్‌లో కిక్ బాక్సింగ్ సూపర్ లీగ్



భారత్‌లో ఇప్పటివరకు ఇండియన్ ప్రీమియర్ లీగ్, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్, ప్రో కబడ్డీ లీగ్‌లను చూశాము. అయితే తొలిసారిగా కిక్ బాక్సింగ్ సూపర్ లీగ్ (కేఎస్ఎల్) కూడా రానుంది. ఆదివారం నాడు దేశ రాజధాని ఢిల్లీలో లీగ్ ప్రారంభ వేడుకలు ఘనంగా జరిగాయి. వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ కిక్‌బాక్సింగ్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగుతున్న వేళ కేఎస్ఎల్‌ను ప్రారంభించారు. భారత్‌లో కిక్ బాక్సింగ్‌ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ లీగ్‌ను తీసుకొచ్చామని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి దేశంలోని క్రీడా రంగాలకు చెందిన సీనియర్ ప్రభుత్వ ప్రతినిధులు, జాతీయ క్రీడా అధికారులు, అథ్లెట్లు, కోచ్‌లు హాజరయ్యారు. 'మారుమూల క్రీడాకారులకు మంచి అవకాశాలు కల్పిస్తూ అథ్లెట్లకు కాంట్రాక్టులు, ప్రతిభకు ప్రోత్సాహకాలు అందిస్తూ భారత్‌లో కిక్ బాక్సింగ్‌కు గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా కేఎస్ఎల్‌ను ప్రారంభించాం. మొదటి సీజన్‌లో ఎనిమిది ఫ్రాంఛైజీ జట్లు ఉంటాయి. ఒక్కో జట్టులో 34 మంది ఫైటర్లు ఉంటారు. ఈ లీగ్‌లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. క్రీడాకారుల్లో 60:40 నిష్పత్తిలో పురుషులు, మహిళలు ఉంటారు. అలానే 20 శాతం అంతర్జాతీయ అథ్లెట్లు ఈ లీగ్‌లో పాల్గొనే అవకాశం ఉంది. ఈ లీగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కోటి రూపాయల నగదు బహుమతి ఉంటుంది' అని నిర్వాహకులు తెలిపారు. తొలి సీజన్ 16 రోజులపాటు జరుగుతుంది. ఇందులో మొత్తం 238 బౌట్‌లు ఉంటాయి. ఓపెన్ రిజిస్ట్రేషన్లు, దేశవ్యాప్తంగా ట్రయల్స్, ఎంపిక శిబిరాలు, అధికారిక వేలం ప్రక్రియ ద్వారా క్రీడాకారుల ఎంపిక జరుగుతుంది. జట్ల యాజమాన్యాలతో క్రీడాకారులకు సీజన్ వారీగా కాంట్రాక్టులు ఉంటాయి. ఈ లీగ్‌ను ఎంతో పటిష్ఠంగా, పారదర్శకంగా నిర్వహించనున్నట్లు కేఎస్ఎల్ సహ వ్యవస్థాపకుడు అజయ్ అడ్లఖ తెలిపారు. దీని ద్వారా అథ్లెట్స్‌కు, జట్లకు, యాజమాన్యాలకు లాభం చేకూరుతుందన్నారు. కిక్ బాక్సింగ్ అనేది ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న క్రీడల్లో ఒకటి. దీన్ని దాదాపు 150కి పైగా దేశాలలో నిర్వహిస్తున్నారు. ఈ ఆటను వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ కిక్‌బాక్సింగ్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో జరుగుతుంది.

## ఆఫ్ఘాన్‌పై న్యూజిలాండ్ ఘన విజయం




టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా అఫ్గానిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఓపెనర్ టిమ్ సీఫర్ట్(65) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. దీంతో అఫ్గానిస్తాన్ నిర్దేశించిన 183 పరుగుల లక్ష్యాన్ని కివీస్.. 17.5 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీంతో గ్రూప్ స్టేజిలో న్యూజిలాండ్ తమ తొలి విజయాన్ని నమోదు చేసుకుంది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కి దిగిన అఫ్గానిస్తాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 182 పరుగులు చేసింది. గుల్బాదిన్ నైబ్(63) హాఫ్ సెంచరీతో మెరిశాడు. గుర్బాజ్(27), అటల్(29), రసూల్(20) పర్వాలేదనిపించారు. కివీస్ బౌలర్లలో ఫెర్గూసన్ 2, రచిన్ రవీంద్ర, హెన్రీ, డఫీ తలొక వికెట్ పడగొట్టారు. 183 పరుగుల విజయ లక్ష్యతో బరిలోకి దిగిన కివీస్ జట్టు.. ఆదిలో కాస్త తడబడింది. అలెన్(1), రచిన్ రవీంద్ర(0) తీవ్రంగా నిరాశపర్చారు. అనంతరం క్రీజులోకి వచ్చిన గ్లెన్ ఫిలిప్స్(42), టిమ్ సీఫర్ట్(65) జట్టును ఆదుకున్నారు. వీరిద్దరూ కలిసి మూడో వికెట్‌కు 46 బంతుల్లోనే 74 పరుగులు జోడించారు. మార్క్ చాప్‌మన్(28) పర్వాలేదనిపించాడు. మిచెల్(25), శాంట్నర్(17) నాటౌట్‌గా నిలిచి ఆటను ముగించారు. అఫ్గానిస్తాన్ బౌలర్లలో ముజీబుర్ రెహమాన్ 2, ఒమర్జాయ్, రషీద్ ఖాన్, నబీ తలొక వికెట్ పడగొట్టారు.



## రాణించిన కుశాల్ మెండిస్..

# ఐర్లాండ్‌పై శ్రీలంక విజయం

టీ20 ప్రపంచ కప్-2026లో భాగంగా కొలంబో వేదికగా శ్రీలంక, ఐర్లాండ్ మధ్య మ్యాచ్ జరుగుతోంది. టాస్ ఓడిన శ్రీలంక మొదట బ్యాటింగ్‌కు దిగింది. కుశాల్ మెండిస్(56) అర్ధ సెంచరీతో రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. కమిందు మెండిస్(44), పాతుమ్ నిస్సాంక (24), కమిల్ మిషారా(14) కూడా రాణించడంతో శ్రీలంక మంచి స్కోర్ చేసింది. ఇక ఐర్లాండ్ బౌలర్లలో బెర్రీ మెక్కార్తీ, జార్జ్ డాక్రెల్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అలానే గారెత్ డెలానీ, మార్క్ అడైర్ చెరో వికెట్ తీసుకున్నారు. ఐదో వికెట్‌కు కమిందు మెండిస్, కుశాల్ మెండిస్ 67 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. చివర్లో కమిందు మెండిస్ ఐర్లాండ్ బౌలర్లపై విరుచుకు పడ్డాడు. కేవలం 19 బంతుల్లోనే 44 పరుగులు చేశాడు. ఐదో వికెట్‌గా మెండిస్ పెవిలియన్ చేరడంతో పరుగులు పెడుతున్న స్కోర్ బోర్డుకు బ్రేక్ పడింది. మొత్తంగా ఐర్లాండ్ ముందు 164 పరుగుల టార్గెంట్ లంక జట్టు ఉంచింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఐర్లాండ్ జట్టు 143 పరుగులకు ఆలౌట్ అయింది. టెయిలెండర్లు విఫలం కావడంతో ఓటమి చవిచూసింది.



# ఫుట్‌బాల్ దేశంలో క్రికెట్ క్రేజ్




ఇటలీ పేరు చెప్పగానే గుర్తుకొచ్చేది ఫుట్‌బాల్. దాదాపు ఆరు కోట్ల జనాభా ఉన్న దేశంలో అత్యధికులు సాకర్ ఆటకు ప్రాణమిస్తారు. నాలుగుసార్లు ఆ దేశ జట్టు ఫిఫా వరల్డ్ కప్‌ను సొంతం చేసుకుంది. రెండుసార్లు రన్నరప్‌గా నిలిచింది. అలాంటి ఇటలీలో క్రికెట్‌కు క్రేజ్ ఉండడం వింత అయితే..ఆ దేశ జట్టు ఏకంగా టీ20 ప్రపంచ కప్‌లో ఆడుతుండడం ఎంతో ఆశ్చర్యకరం. ఇటలీకి క్రికెట్ కొత్తేం కాదు. 1793లోనే ఆ దేశంలో క్రికెట్ మొదలైంది. తదనంతర కాలంలో ఫుట్‌బాల్ ఆట బాగా ప్రాచుర్యం పొందడంతో ఇటలీలో క్రమంగా క్రికెట్ కనుమరుగైంది. 1980లో ఇటాలియన్ క్రికెట్ ఫెడరేషన్ ఆవిర్భవించింది. 1984లో ఆ ఫెడరేషన్ అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) గుర్తింపును పొందింది. 1984 ఆగస్టులో ఇటలీ క్రికెట్ జట్టు అధికారికంగా యూకేలో పర్యటించింది. ఇక..1989లో ఇటలీ మొట్ట మొదటి అంతర్జాతీయ మ్యాచ్‌లో పాల్గొన్నది. 1995లో ఐసీసీ అనుబంధ దేశంగా మారింది. 1997లో ఐసీసీ ట్రోఫీ టోర్నీలో తలపడింది. తదుపరి ఏడాది జరిగిన యూరోపియన్ చాంపియన్‌షిప్‌లోనూ ఆడింది. ఆ టోర్నమెంట్‌లో ఇంగ్లండ్ లెవెన్ జట్టును ఓడించడం ద్వారా ఇటలీ పెను సంచలనం సృష్టించింది. యూఏఈలో జరిగిన ఐసీసీ 2013 టీ20 క్వాలిఫయింగ్ టోర్నీలో ఇటలీ తలపడింది. తమ అనుబంధ సభ్య దేశాలన్నిం టికీ పూర్తిస్థాయి టీ20లలో పాల్గొనేందుకు 2018లో ఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆటతీరును క్రమంగా మెరుగు పరుచుకుంటూ వచ్చిన ఇటలీ టీ20 వరల్డ్ కప్ యూరప్ క్వాలిఫయర్స్‌లో అద్భుతంగా రాణించింది. తద్వారా ఆ జట్టు తొలిసారి ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచ కప్‌కు క్వాలిఫై అయ్యింది.

### జట్టులో అన్నదమ్ములు నలుగురు..

15 మంది సభ్యుల ఇటలీ జట్టులో ఓ ప్రత్యేకత ఉంది. నలుగురు అన్నా తమ్ముళ్లు ఉండడమే ఆ స్పెషాలిటీ. వీరిలో బెంజమిన్ మానెంటి-హ్యారీ మానెంటి అన్నదమ్ములు. వీరిద్దరు సమర్థులైన బ్యాటర్లేకాక, తిరుగులేని ఫీల్డర్లు. ఇక ఆంథోని మోస్కా-జస్టిన్ మోస్కా మరో సోదర ద్వయం. వీరిద్దరూ బ్యాటర్లు.

చైతన్య రథం
సినిమా
సోమవారం 9 ఫిబ్రవరి 2026

# జోర్డాన్ వెళ్లిన ఎన్టీఆర్...

## ఆ సినిమా కోసమే!




ప్రశాంత్ నీల్ – ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న సినిమా (వర్కింగ్ టైటిల్ డ్రాగన్) పై లేటెస్ట్ అప్ డేట్ వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది, కీలక సన్నివేశాలను చిత్రీకరించడానికి టీం ఇప్పుడు తొలిసారి భారతదేశం నుండి జోర్డాన్ కి బయలుదేరుతోంది. తారక్ ఈ ఉదయం జోర్డాన్‌కు విమానంలో వెళ్తుండగా హైదరాబాద్‌లోని ఎయిర్‌పోర్ట్‌లో కనిపించాడు. జోర్డాన్‌లో విస్తృతమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. భారీ స్థాయిలో, భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

కాగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో యాక్షన్ అద్భుతంగా ఉంటుందట. పైగా ఈ సినిమాని ఎన్టీఆర్ కెరీర్ లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా చేయాలని ప్రశాంత్ నీల్ ప్రయత్నం చేస్తున్నాడట. అందుకే, ఈ సినిమా స్క్రిప్ట్ కోసం ప్రశాంత్ నీల్ చాలా టైమ్ తీసుకున్నాడు. కాబట్టి, ఇప్పటి వరకూ ప్రశాంత్ నీల్ తీసిన అన్ని సినిమాల్లోకల్లా బెస్ట్ సినిమా ఇదే అవుతుందని అంచనాలు ఉన్నాయి.

# ‘వారణాసి’ కోసం జక్కన్న అలా చేయడం లేదట..!

దర్శకధీరుడు రాజమౌళి తన సినిమాల భారీ బడ్జెట్ మరియు మేకింగ్‌కు పట్టే సమయాన్ని దృష్టిలో ఉంచుకుని, ‘బాహుబలి’ నుండి సరికొత్త బిజినెస్ మోడల్‌ను అనుసరిస్తున్నారు. ఆయన నిర్మాత నుండి నేరుగా రెమ్యూనరేషన్ తీసుకోకుండా, సినిమా లాభాల్లో దాదాపు 50 శాతం వాటాను పంచుకుంటారు. ఈ పద్ధతి ద్వారానే ఆయన బాహుబలి మరియు RRR చిత్రాలకు భారీ స్థాయిలో ఆదాయాన్ని ఆర్జించారు.

ఇక మహేష్ బాబుతో చేయబోయే ‘వారణాసి’ ప్రాజెక్ట్ విషయంలో రాజమౌళి రెమ్యూనరేషన్‌పై ఓ వార్త జోరుగా చక్కర్లు కొడుతోంది. అయితే ఆయన ఈ మూవీ ఓవర్సీస్ హక్కులను తన రెమ్యూనరేషన్‌గా తీసుకున్నారనే వార్తల్లో నిజం లేదు. నిర్మాత కె.ఎల్. నారాయణ నిర్మిస్తున్న ఈ సినిమాకు కూడా ఆయన తన పాత ‘ప్రాఫిట్ షేరింగ్’ పద్ధతినే పాటిస్తున్నారు. సినిమా బిజినెస్ మరియు డీల్స్ మీద పూర్తి అవగాహన ఉండటంతో, ఆయన హక్కుల కంటే లాభాల్లో వాటా తీసుకోవడానికే మొగ్గు చూపుతున్నారు.




మరోవైపు మహేష్‌బాబు ఈ సినిమా కోసం భారీ రెమ్యునరేషన్ అందుకోనున్నారు. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృధ్వీరాజ్ సుకుమారన్ వంటి స్టార్ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రం ఏప్రిల్ 7, 2027న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# పూజా హెగ్డేకే చెమటలు పట్టించిన బుడ్డోడు



లోకేష్ కనగరాజ్ – కూలీ – చిత్రంలో – మోనిక పాట ఎంత పెద్ద సక్సెసైందో తెలిసిందే. ఈ పాటలో కమెడియన్ సౌబిర్ షాహిన్ డ్యాన్సులకు మంచి మార్కులేసిన జనం, పూజా హెగ్డేని మించి అతడు డ్యాన్సులు చేసాడంటూ ప్రశంసలు కురిపించారు. సౌత్‌లో బెస్ట్ డ్యాన్సింగ్ హీరోయిన్‌గా గుర్తింపు ఉన్న పూజానే అతడు డామినేట్ చేయడంపై అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

ఈ పాటపై చాలా కాలం పాటు చర్చ సాగింది. అంతేకాదు.. మోనిక.. ఓ మై డార్లింగ్ పాటను అనుకరిస్తూ చాలా వీడియోలు, డ్యాన్స్ ప్రాక్టీస్ క్లిప్‌లు ఇంటర్నెట్ ని షేక్ చేశాయి. అదంతా ఒకెత్తు అనుకుంటే ఇప్పుడు పూజా హెగ్డే ముందే ఒక బుడతడు వేసిన స్టెప్పులు ప్రజల్లో చర్చగా మారాయి. ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన ఈ వీడియోలో, అందాల కథానాయిక పూజా ఆ బుడ్డోడితోను డ్యాన్సుల్ని మ్యాచ్ చేయలేకపోయింది. బాలుడి స్టెప్పులను మైమరిచిపోయి చూస్తున్న పూజా హెగ్డేపై రకరకాల కామెంట్లు వినిపిస్తున్నాయి. ఎక్స్ ఖాతా సహా సోషల్ మీడియాలో బుడ్డోడి డ్యాన్సుల వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారుతోంది. ఆ చిన్నారి వేసిన స్టెప్పులకు బుట్టబొమ్మ సైతం ఫిదా అయిపోయింది.

# మ్యాన్ ఆఫ్ మాసెస్ షార్ప్ లుక్స్ వైరల్..!





ప్రస్తుతం మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ హీరోగా సెన్సేషనల్ మాస్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో చేస్తున్న భారీ సినిమా కోసం అందరికీ తెలిసిందే. ఎన్నో అంచనాలు సెట్ చేసుకున్న ఈ సినిమా షూటింగ్ నెమ్మదిగా ప్లానింగ్ ప్రకారం పూర్తవుతుంది. అయితే ఈ సినిమా కోసం చూస్తున్న ఫ్యాన్స్‌కి ఆ మధ్య అంతా తారక్ లుక్స్ కొంచెం ఇబ్బందిగా అనిపించాయి కానీ నెమ్మదిగా వాటిని అలవాటు చేసుకున్నారు.

ఇక ఈ స్లిమ్ లుక్‌లోనే ఈ మధ్య తారక్ లుక్స్ మరింత వైరల్ అవుతున్నాయి. గడ్డం పెంచి మంచి షార్ప్ ఫిజిక్‌తో మ్యాన్ ఆఫ్ మాసెస్ మైంటైన్ చేస్తున్నాడు. నేడు బయటకి వచ్చిన లుక్స్ లో కూడా మంచి స్టైలిష్ గా కూడా కనిపించడంతో ప్రశాంత్ నీల్ ఏం ప్లాన్ చేస్తున్నాడో కానీ తారక్ కొత్త మేకోవర్‌తో ఫ్యాన్స్ ఇప్పుడు హ్యాపీగానే ఉన్నారు. ఇక ఈ భారీ ప్రాజెక్ట్‌కి రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. అలాగే ఎన్టీఆర్ ఆర్ట్స్, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# శ్రీవారి సేవలో నిధి అగర్వాల్



హీరోయిన్ నిధి అగర్వాల్ తాజాగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం నైవేద్య విరామ సమయంలో శ్రీవారిని దర్శించుకున్న నిధి అగర్వాల్ తన మొక్కులను చెల్లించుకున్నారు. వైకుంఠంలో టీటీడీ అధికారులు స్వాగతం పలికిన అనంతరం, రంగనాయక మండపంలో నిధి అగర్వాల్ కి వేద ఆశీర్వచనం చేశారు.

ఇక దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను నిధి అగర్వాల్‌కి అందజేశారు. ఇక ప్రస్తుతం నిధి అగర్వాల్ కొత్త సినిమాల విషయానికి వస్తే.. ఆమె తమిళంలో ఓ కొత్త సినిమా మొదలుపెట్టనుంది. తెలుగులో ప్రభాస్ రాజాసాబ్ చిత్రంలోకి నిధి అగర్వాల్ ఓ హీరోయిన్ గా నటించి మెప్పించింది. అయితే, ఈ సినిమా ఆమె కెరీర్‌కి ఎలాంటి బూస్టప్‌ను అందించలేకపోయింది.



# లైఫ్‌లో ఎన్నో జరిగాయి..

### - అందులో ఇది ఒకటి మాత్రమే!

*యాక్షన్ కింగ్‌గా తెలుగు ఆడియన్స్‌ను అలరించిన అర్జున్ ఎన్నో సినిమాలతో ఆకట్టుకున్నారు. 45 ఏళ్ల కెరీర్లో ఆయనెన్నో సినిమాలు చేశారు. ప్రస్తుతం ఆయన తన కూతురు ఐశ్వర్యా అర్జున్‌ను టాలీవుడ్‌కు పరిచయం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వాస్తవానికి ఐశ్వర్యా అర్జున్ టాలీవుడ్ ఎంట్రీ ఎప్పుడో జరిగిపోవాల్సింది. కానీ ఎన్నో ఆటంకాలు, ఇబ్బందుల తర్వాత ఇప్పుడు దానికి ముహూర్తం కుదిరింది. ఐశ్వర్యా అర్జున్‌ను టాలీవుడ్ కు పరిచయం చేయడానికి అర్జున్ పడిన పాట్లు అన్నీ ఇన్నీ కావని రీసెంట్ గా ఆయన చెప్పిన దాన్ని బట్టి చూస్తుంటే తెలుస్తోంది.*

*దాని కోసం కథ రాసుకుని తన దర్శకత్వంలోనే ఆ మూవీని తెరకెక్కించాలనుకున్నారు. కానీ కొన్ని విషయాల వల్ల తన కూతురి టాలీవుడ్ డెబ్యూ ఆలస్యమైందంటున్నారు. అయితే ఐశ్వర్యా అర్జున్ టాలీవుడ్ ఎంట్రీ లేటవ్వడానికి పలు కారణాలుంటే అందులో విశ్వక్‌సేన్ మెయిన్ రీజన్.*